# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 109 అసోసియేట్ ఎడిటర్ : మార్పు సాయి కుమార్ పేజీలు : 8, వెల రూ. 5, ఆదివారం - 28 - జూలై - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## చంద్రబాబు ఆర్థిక శ్వేతపత్రంపై.. మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన కౌంటర్



రాష్ట్రాభివృద్ధి కోసం వాస్తవ పరిస్థితులు వివరిస్తూ, తామేం చేయబోతున్నామో చెప్పకుండా.. గత ప్రభుత్వంపై నిందలు వేస్తూ..

అసలు శ్వేతపత్రానికి అర్థం మార్చిన చంద్రబాబు..

అమరావతి : రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం చంద్రబాబు విడుదల చేసింది శ్వేతపత్రం కాదని..

2లో

## వైసీపీ హయాంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారు..



గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలను వేధించిన అధికారులు,

జగన్ హయాంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేసి వారికి ఇష్టమ్నెచ్చినట్లు వాడుకున్నారని మంత్రి ఆరోపించారు.

కృష్ణా: గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలను వేధించిన అధికారులు, పోలీసులపై చర్యలు ఉంటాయని ఏపీ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి మిగతా..2లో

## జగన్ ప్రశ్నకు షర్మిల ధీటైన సమాధానం..



ఏపీ రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి షర్మిల తన సొంత అన్న అని చూడకకుండా జగన్‌పై విమర్శలు

వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలపై సొంత అన్నపైనే షర్మిల ఎదురుదాడికి దిగారు.

అమరావతి, జూలై 27: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఫైర్ అయ్యారు. ఏపీ రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి షర్మిల తన సొంత అన్న అని చూడకకుండా జగన్‌పై విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఏపీసీసీ చీఫ్ హోదా చేపట్టాక.. తన మాటలకు మరింత పదును పెట్టారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలపై సొంత అన్నపైనే షర్మిల ఎదురుదాడికి దిగారు.

# చంద్రబాబుకు మరోవరం ప్రకటించిన నరేంద్రమోడీ

- ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి అనుసంధానం పెరిగితే అభివృద్ధి సహజంగానే జరుగుతుందనేది మోడీ ఆలోచన.
- మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా రహదారుల విస్తరణ
- ఏపీలో 260 కిలోమీటర్లు, తెలంగాణలో 190 కిలోమీటర్లు, కర్ణాటకలో 106 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది.
- 508 కిలోమీటర్ల మేర హైస్పీడ్, గ్రీన్ ఫీల్డ్ కారిడార్ ను రూపొందించాలని కేంద్ర ఉపరితల రవాణాశాఖ నిర్ణయం
- డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ ఆమోదం పొందిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడి



నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా రహదారుల విస్తరణకు, కొత్త రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి అనుసంధానం పెరిగితే అభివృద్ధి సహజంగానే జరుగుతుందనేది మోడీ ఆలోచన. అందుకనుగుణంగా నితిన్ గడ్కరీకే ఈసారి కూడా రహదారుల శాఖను కట్టబెట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న మిషన్ మిగతా..2లో

## తిరుపతి దేవస్థానంలో భక్తుల రద్దీ



తిరుపతి, : తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. ఉచిత సర్వ దర్శనానికి 27 కంపార్ట్ మెంట్లలో వేచి ఉన్న భక్తులు, టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటల సమయం పడుతోందని ఆలయ అధికారులు వెల్లడించారు. ఇక రూ.300 ప్రత్యేక దర్శనానికి 4 గంటల సమయం పడుతుంది. మరోవైపు.. టైమ్ స్లాట్ ఎస్ఎమ్ఎ దర్శనం కోసం 8 కంపార్ట్మెంట్లో భక్తులు వేచి ఉండగా..5 గంటల సమయం పడుతోంది. నిన్న (శుక్రవారం) 65,980 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అందులో 77,441 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారి హుండీ ఆదాయం 4,21 కోట్లుగా లెక్క తేలింది.

# విద్యుత్ అంశంపై అధికార, విపక్షాల ఆరోపణలు,

- తెలంగాణ విద్యుత్ సంస్థలను కేంద్రానికి అప్పజెప్పింది
- నాటి ఒప్పంద పత్రాలను సభ ముందుంచిన సీఎం
- సీఎంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల విమర్శలు సరికాదు: భట్టి
- తొందరపడి మాట్లాడితే సీఎం కుర్చీ గౌరవం తగ్గుతుంది
- కేంద్రం పెట్టిన రూల్స్‌ను ఒప్పుకోబోమని కేసీఆర్ సభలోనే ప్రకటించారు
- విద్యుత్ సంస్థలు ప్రైవేటీకరణ కాకుండా చర్యలు తీసుకున్నామని వెల్లడి




హైదరాబాద్: సభలో 'కరెంటు' అంశం మంటలు రేపింది. 'స్మార్ట్ మీటర్ల' ఏర్పాటు ఒప్పందం, వ్యవసాయానికి మీటర్లు పెట్టేందుకు సిద్ధమయ్యారనే అంశాలపై అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలతో శాసనసభ దద్దరిల్లింది. శనివారం ఉదయం సీఎం రేవంత్, మాజీ మంత్రి హరీశ్‌రావుల మధ్య వివిధ అంశాలపై జరిగిన సవాళ్లు, ప్రతిసవాళు ,, ఆ సమయంలో వారు చేసిన వ్యాఖ్యలు.. రాత్రి శాసనసభ ముగిసే సమయంలో మిగతా..2లో

## తెలంగాణలో రాబోయే 2 రోజుల్లో మోస్తరు వర్షాలు..!



- ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది.
- తెలంగాణలో గత వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న సంగతి

హైదరాబాద్ : తెలంగాణలో గత వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే.

# హాట్‌హాట్‌గా అసెంబ్లీ సమావేశాలు..

## హరీశ్, భట్టిల మధ్య మాటల యుద్ధం




- తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నాడు వాడీవేడిగా నడిచాయి.
- శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావు మధ్య మాటల యుద్ధం నడిచింది.
- ప్రభుత్వం ప్రజల లక్ష్యంగా పని చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు.

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నాడు వాడీవేడిగా నడిచాయి. శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావు మధ్య మాటల యుద్ధం నడిచింది. హరీష్ చేసిన వ్యాఖ్యలు, ప్రశ్నలపై

## జైరామ్, మీరక్కడ లేరు... మమత వాకౌట్‌పై నిర్మల సీతారామన్



- 'నీతి ఆయోగ్' సమావేశం నుంచి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ
- 'ఇండియా' కూటమిని సంతోషపెట్టడానికే ఆ పని ఆమె చేసి ఉండవచ్చని అభిప్రాయం వ్యక్తం
- సీఎం మమతా బెనర్జీతో సహా ఏ ఒక్కరి మైకులు స్విచ్ఛాఫ్ చేయలేదు.

న్యూఢిల్లీ: 'నీతి ఆయోగ్' సమావేశం నుంచి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వాకౌట్ నేపథ్యంలో మిగతా..2లో

## తెలంగాణ సహా 9 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు



- 'తెలంగాణ సహా పలు రాష్ట్రాలకు కొత్త గవర్నర్ల నియామకం
- 'రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ మేరకు ఉత్తర్వులు జారీ
- 'ప్రస్తుతం జార్ఖండ్ గవర్నర్ గా, తెలంగాణకు ఇన్ ఛార్జిగా ఉన్నారు.

దేశంలో తెలంగాణ సహా పలు రాష్ట్రాలకు కొత్త గవర్నర్ల నియామకం జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. దేశవ్యాప్తంగా మొత్తం 9 రాష్ట్రాలకు కొత్త గవర్నర్ల నియామకం చేపట్టారు.

# వర్షాలతో నేలమ్మ తడిసి ముద్దయ్యింది.

- మిడ్ మానేరు ప్రాజెక్ట్‌కు గోదావరి జలాలు
- ఎల్లంపల్లి వద్ద మొదలైన ఎత్తిపోతలు
- జిల్లాలో సాధారణ వర్షపాతం 333.6 మిల్లీమీటర్లు
- 414.6 మిల్లీమీటర్ల వర్షం నమోదు
- చెరువులు, కుంటల్లోకి చేరుతున్న వరదనీరు




అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలతో నేలమ్మ తడిసి ముద్దయ్యింది. సీజన్ ప్రారంభంలో నైరుతి రుతుపవనాలు నిరాశపర్చినా వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిల్లాలోని చెరువులు, కుంటల్లోకి వరదనీరు చేరుతోంది. ఒర్రెలు, వాగుల్లో వరదనీరు పారుతోంది. శనివారం జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా ముసురుతో కూడిన వర్షం పడింది. 5.1 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి 14.5 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జిల్లాలోని రుద్రంగిలో 21.2 మిల్లీమీటర్లు, చందుర్తి 18.0, వేములవాడ రూరల్ 15.9, బోయినపల్లి 17.6, వేములవాడ 16.4, సిరిసిల్ల 15.6, కోనరావుపేట 16.2, వీర్నపల్లి 16.2, ఎల్లారెడ్డిపేట 12.0, గంభీరావుపేట 8.4, ముస్తాబాద్ 9.3, తంగళ్లపల్లి 11.7, ఇల్లంతకుంటలో 9.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. మిగతా..2లో

## జగన్ ప్రశ్నకు షర్మిల ధీటైన సమాధానం..

(మొదటి పేజి తరువాయి..)

తాజాగా మరోసారి జగన్‌ను టార్గెట్ చేస్తూ షర్మిల మాటల తూటాలు పేలారు.

జగన్ ఏమన్నారంటే?

ఏపీలో శాంతిభద్రతలు అదుపుతప్పాయంటూ ఇటీవల ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జగన్ ఆందోళన చేసిన విషయం తెలిసిందే. ఈ ధర్నాకు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమితో పాటు విపక్ష ఇండియా కూటమి కూడా జగన్ ఆహ్వానం పంపారు. అయితే ఎన్డీయేలో ఉన్న టీడీపీకి వ్యతిరేకంగా మిత్రపక్షాలు మాట్లాడలేరు కాబట్టి వారంతా ధర్నాకు దూరంగా ఉన్నారు. అయితే ఇండియా కూటమిలోని కీలక పార్టీల నుంచి పలువురు నేతలు జగన్ ధర్నాకు వచ్చి మద్దతు తెలిపారు. కానీ.. కాంగ్రెస్ మాత్రం దూరంగా ఉండిపోయింది. దీనిపై నిన్న జరిగిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ధర్నాకు ఎందుకు మద్దతు ప్రకటించలేదని జగన్ ప్రశ్నించారు

## చంద్రబాబు ఆర్థిక శ్వేతపత్రంపై.. మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన కౌంటర్

(మొదటి పేజి తరువాయి..)

అది ఒక సాకు పత్రమని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు. అసలు శ్వేతపత్రానికి అర్థం మార్చిన చంద్రబాబు.. రాష్ట్రాభివృద్ధి కోసం వాస్తవ పరిస్థితులు వివరిస్తూ, తామేం చేయబోతున్నామో చెప్పకుండా.. గత ప్రభుత్వంపై నిందలు వేస్తూ.. అన్నింటికీ మమ్మల్ని బాధ్యులను చేస్తూ.. వైట్‌పేపర్ల పేరుతో డ్రామాలు చేస్తున్నారని బుగ్గన ఆక్షేపించారు. ఎన్నికల ముందు టీడీపీ అట్టహాసంగా ప్రకటించిన సూపర్ సిక్స్.. అమలుకు ముందే, తొలి ఓవర్లోనే డకౌట్ అయిందని మాజీ మంత్రి వ్యాఖ్యానించారు.

అది హాస్యాస్పదం

రాజకీయాల్లో 40 ఏళ్ల ఇండస్ట్రీ, 14 ఏళ్లు సీఎంగా పని చేశానని పదే పదే చెప్పుకునే చంద్రబాబు.. సంపద సృష్టించడం తనకు మాత్రమే తెలుసని గొప్పగా ప్రచారం చేసుకున్నారన్న బుగ్గన.. అదే చంద్రబాబు ఇప్పుడు తమ సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలను అడుగుతానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. బాబు వైఖరి చూస్తుంటే.. 'మీరంతా కొండను ఎత్తి, నా నెత్తిపై పెట్టండి. నేను దాన్ని మోస్తాను' అన్నట్లు ఉందని బుగ్గన వ్యాఖ్యానించారు.

## వైసీపీ హయాంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారు..

(మొదటి పేజి తరువాయి..)

కొల్లు రవీంద్ర తెలిపారు. జగన్ హయాంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేసి వారికి ఇష్టమొచ్చినట్లు వాడుకున్నారని మంత్రి ఆరోపించారు. ముఖ్యంగా కొంతమంది పోలీసులు అయితే వైసీపీ కార్యకర్తల్లా పని చేశారని మండిపడ్డారు. అన్యాయంగా కూటమి నేతలపై కేసులు పెట్టారని, జైళ్లల్లో వేధింపులకు గురి చేశారని ధ్వజమెత్తారు. టీడీపీ అధినేత చంద్రబాబును సైతం 50రోజులకు పైగా జైల్లో పెట్టి మానసిక క్షోభకు గురి చేశారని మండిపడ్డారు. మచిలీపట్నంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, చేపట్టాల్సిన పనులపై ప్రజాప్రతినిధులు, అధికారులతో మంత్రి కొల్లు రవీంద్ర చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో అన్ని ప్రభుత్వ శాఖలను జగన్ మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అసలు పరిపాలనే లేకుండా చేశారు. నిధులు ఇవ్వకుండా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల హక్కులు కాలరాశారు. గత ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు తిట్టిన బూతు పురాణాన్ని ప్రజలు విన్నారు. అందుకే ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో 90శాతానికి పైగా విజయంతో ప్రజలు కూటమికి పట్టం కట్టారు. పోలీసు సిబ్బందిని మాజీ ముఖ్యమంత్రి వైసీపీ కార్యకర్తల్లాగా మార్చుకున్నారు.

## తెలంగాణలో రాబోయే 2 రోజుల్లో మోస్తరు వర్షాలు..!

(మొదటి పేజి తరువాయి..)

రోజంతా జల్లులు కురుస్తున్న క్రమంలో హైదారాబాద్ వాతావరణ శాఖ మరోసారి అలర్ట్ చేసింది. ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. సముద్ర మట్టానికి 7.6 కి. మీ ఎత్తు వరకు ఆవర్తనం విస్తరించి ఉందని, ఈ ప్రభావంతో వచ్చే రెండు రోజుల్లో తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా జగిత్యాల, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న- సిరిసిల్ల, వరంగల్, హన్మకొండ జిల్లాలకు మోస్తరు వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. గంటకు 30 నుంచి 40 కి.మీల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక హైదరాబాద్‌తో పాటు మరికొన్ని జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. గత 24 గంటల్లో ములుగు జిల్లా తడ్వాయిలో 5.54 సెం.మీ, ఏటూరునాగారంలో 5.49 సెం.మీ, మంగపేటలో 5.28 సెం.మీ, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో 5.05 సెం.మీ, అశ్వాపురంలో 4.35 సెం.మీ, బూర్గంపాడులో 4.14 సెం.మీ, పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్‌లో 4.56సెం.మీ, జయశంకర్‌భూపాలపల్లి జిల్లా భూపాలపల్లిలో 4.08 సెం.మీ చొప్పున వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది.

## జైరామ్, మీరక్కడ లేరు... మమత వాకౌట్‌పై నిర్మల సీతారామన్

(మొదటి పేజి తరువాయి..)

నీతి ఆయోగ్‌ను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ తప్పుపట్టడంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. "సమావేశంలో మీరు లేనే లేరు...ఎలా తప్పుపడతారు?" అని జైరామ్ రమేష్‌ను ప్రశ్నించారు. "జయరామ్... మీరు నీతి ఆయోగ్ సమావేశంలో లేనేలేరు. సమావేశంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడినదంతా మేము విన్నాం. ప్రసంగానికి కేటాయించిన పూర్తి సమయాన్ని మమత ఉపయోగించుకున్నారు. కొందరు ముఖ్యమంత్రులు స్వయంగా రిక్వెస్ట్ చేసుకుని తమకు కేటాయించిన సమయం కంటే ఎక్కువ సేపు మాట్లాడారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా వారికి అదనపు సమయం కేటాయించారు. సీఎం మమతా బెనర్జీతో సహా ఏ ఒక్కరి మైకులు స్విచ్ఛాఫ్ చేయలేదు. కేవలం అబద్ధాల ప్రచారానికి మమత దిగారు" అని నిర్మలా సీతారామన్ చెప్పారు.

మమత మైక్ కట్ చేయడంలో నిజం ఎంత? ఎవరేం చెప్పారు?

మమత హాజరుకావడం హ్యాపీనే..

నీతి ఆయోగ్ సమావేశానికి బెంగాల్ సీఎంగా మమతాబెనర్జీ హాజరుకావడం సంతోషం కలిగించిందని నిర్మలా సీతారామన్ అన్నారు. విపక్షం తరఫున తాను ఒక్కరినే హాజరయ్యానని ఆమె మాట్లాడిన దానితో తాను ఏకీభవించినా ఏకీభవించకపోయినా ఆమె సమావేశం వెలుపల మాట్లాడిన మాటలు మాత్రం పూర్తిగా నిరాధారమని చెప్పారు. 'ఇండియా' కూటమిని సంతోషపెట్టడానికే ఆ పని ఆమె చేసి ఉండవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. నీతి ఆయోగ్ సమావేశానికి హాజరైన మమతా బెనర్జీ సమావేశం మధ్యలో ఉండగానే వాకౌట్ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, విపక్షాల నుంచి నీతి ఆయోగ్ సమావేశానికి తాను ఒక్కరినే హాజరయ్యాయని, కేంద్రం వివక్షా పూరితంగా వ్యవహరించిందని చెప్పారు. పలువురు సీఎంలు ఎక్కువ సేపు మాట్లాడారని, తాను మాట్లాడుతుండగా మాత్రం 5 నిమిషాలకే మైక్ కట్ చేశారని ఆరోపించారు. కాగా, ఆమె మాటలు సత్యదూరమని, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ ఆ తర్వాత నిర్ధారించింది.

## తెలంగాణ సహా 9 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

(మొదటి పేజి తరువాయి..)

దేశంలో తెలంగాణ సహా పలు రాష్ట్రాలకు కొత్త గవర్నర్ల నియామకం జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. దేశవ్యాప్తంగా మొత్తం 9 రాష్ట్రాలకు కొత్త గవర్నర్ల నియామకం చేపట్టారు. తెలంగాణ గవర్నర్ గా జిష్ణుదేవ్ వర్మ నియమితులయ్యారు. ఏయే రాష్ట్రాలకు ఎవరెవరనేది జాబితా ఇలా ఉంది తెలంగాణ జిష్టు దేవ్ వర్మ రాజస్థాన్ హరిభౌ కిషన్ రావు బాగ్డే సిక్కిం ఓం ప్రకాశ్ మాథుర్ జార్ఖండ్ సంతోష్ కుమార్ గంగ్వార్ మేఘాలయ సీహెచ్ విజయ శంకర్ మహారాష్ట్ర సీపీ రాధాకృష్ణన్ పంజాబ్ గులాబ్ చంద్ కటారియా అస్సోం లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఛత్తీస్ గడ్ రామెన్ డేక వీరిలో తెలంగాణ కొత్త గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ త్రిపుర ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఇప్పుడు గవర్నర్ గా నియమితులయ్యారు. మహారాష్ట్ర గవర్నర్ గా నియమితులైన సీపీ రాధాకృష్ణన్ ప్రస్తుతం జార్ఖండ్ గవర్నర్ గా, తెలంగాణకు ఇన్‌ఛార్జిగా ఉన్నారు. అదే విధంగా పంజాబ్ కొత్త గవర్నర్ గులాబ్ చంద్ కటారియా ప్రస్తుతం అస్సోం గవర్నర్ గా ఉన్నారు. ఇక అస్సోం కొత్త గవర్నర్ లక్ష్మీ ప్రసాద్ ఆచార్య సిక్కిం గవ్నర్ గా ఉన్నారు.

## దివాళా దిశగా అమెరికా ?

వాషింగ్టన్ : అమెరికాకు అభివృద్ధి చెందిన దేశంగా గుర్తింపు ఉంది. అయితే ఈ గుర్తింపునకు అప్పులు కూడా ఒక కారణం. ఏంటీ..ఆశ్చర్య పోతున్నారా? అవును..అమెరికా అప్పులతోనూ ఎదిగినట్లు తాజా గణాంకాలు చెబుతున్నాయి. ఏటా ఆ దేశం కట్టే వడ్డీలే అందుకు నిదర్శనం. జూన్ 2024 లెక్కల ప్రకారం..దేశీయంగా వసూలైన వ్యక్తిగత ఆదాయపు పన్నులో 76 శాతాన్ని జాతీయ రుణాన్ని చెల్లించేందుకే అమెరికా వెచ్చిస్తోంది. ఈ వార్తలను ధ్రువపరిచేలా ప్రముఖ వ్యాపారవేత్త ఇలాన్ మస్క్ 'అమెరికా దివాలా దిశగా ప్రయాణిస్తోంది' అంటూ స్పందించారు. దాంతో ఈ ట్వీట్ మరింత వైరల్‌గా మారింది. పెరుగుతున్న జాతీయ రుణం అమెరికాలో చాలా కాలంగా ప్రధాన సమస్యగా ఉంది. మస్క్ ఈ విషయాన్ని గతంలోనూ చాలాసార్లు తెలిపారు. తాజాగా 'అమెరికా దివాళా దిశగా వెళ్తోంది' అంటూ పీటర్ స్టాంజ్ అనే వ్యక్తి అప్‌లోడ్ చేసిన పోస్ట్‌లోని వివరాలను ధ్రువపరుస్తూ స్పందించారు. అమెరికా వ్యక్తిగత ఆదాయపన్ను వసూళ్లలో దాదాపు 76 శాతం జాతీయ రుణ చెల్లింపులకే ఖర్చు చేస్తున్నట్లు పీటర్ చెప్పారు. అమెరికా అప్పుల్లో కూరుకుపోయేందుకు కారణం మాజీ అమెరికా అధ్యక్షులు ఫ్రాంక్లిన్ డీ రూజువెల్ట్, రిచర్డ్ నిక్సన్ అని అన్నారు. 1970 కాలంలో అమెరికా ప్రెసిడెంట్‌గా ఉన్న రిచర్డ్ నిక్సన్ దేశీయ విధానాల కంటే విదేశీ వ్యవహారాలపై ఎక్కువ ఆసక్తి చూపేవాడు. ఓటర్లు తమ సొంత ఆర్థిక స్థితిపైనే దృష్టి సారిస్తారని నమ్మాడు. అప్పటికే దేశంలో పెరిగిన ద్రవ్యోల్బణం తిరిగి తన ఎన్నికకు ముప్పుగా మారుతుందని గ్రహించాడు. దాంతో 'న్యూ ఫెడరలిజం' విధానాలు అమలు చేశాడు.

# చంద్రబాబుకు మరోవరం ప్రకటించిన నరేంద్రమోడీ

(మొదటి పేజి తరువాయి..)

2047లో భాగంగా తెలంగాణ-ఆంధ్రప్రదేశ్-కర్ణాటక రాష్ట్రాలను అనుసంధానం చేస్తూ కొత్తగా హైస్పీడ్ రహదారిని నిర్మించాలని నిర్ణయించారు.

హైస్పీడ్, గ్రీన్ ఫీల్డ్ కారిడార్ గా

ప్రస్తుతం హైదరాబాద్ నుంచి బెంగళూరు మధ్య నాలుగు వరుసల రహదారి ఉంది. దీన్ని ఆరు వరుసలకు అభివృద్ధి చేస్తే ఎలా ఉంటుంది అనే విషయంపై సర్వే నిర్వహించగా హైస్పీడ్ కు తగినట్లుగా దాన్ని విస్తరించడం సాధ్యం కాదని తేలింది. దీంతో 508 కిలోమీటర్ల మేర హైస్పీడ్, గ్రీన్ ఫీల్డ్ కారిడార్ ను రూపొందించాలని కేంద్ర ఉపరితల రవాణాశాఖ నిర్ణయం తీసుకొని తన మాస్టర్ ప్లాన్ లో



ప్రతిపాదించింది. ప్రస్తుతం ఈ రెండు నగరాల మధ్య 556 కిలోమీటర్ల మేర రహదారి అందుబాటులో ఉంది. ఏపీలో 260 కిలోమీటర్లు, తెలంగాణలో 190 కిలోమీటర్లు, కర్ణాటకలో 106 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది.

హైదరాబాద్ నుంచి నాగ్ పూర్ మధ్య రాకపోకలు పెంచాలని

హైదరాబాద్-నాగ్‌పూర్-బెంగళూరు మధ్య రాకపోకలు మరింతగా పెంచాలని కేంద్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రిందటే నిర్ణయించింది. బెంగళూరు నుంచి నాగ్ పూర్ వరకు నిర్మించబోతున్న జాతీయ రహదారికి సంబంధించి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు మధ్య కూడా హైస్పీడ్ కారిడార్ నిర్మిస్తే హైదరాబాద్ నుంచి నాగ్ పూర్ కు రాకపోకలు పెరుగుతాయనేది కేంద్రం ఆలోచన. కొత్తగా నిర్మించబోయే హైస్పీడ్ కారిడార్ ను ఆరు వరుసలుగా నిర్మిస్తారు. డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ ఆమోదం పొందిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయి. హైదరాబాద్ నుంచి బెంగళూరు మధ్య కొత్తగా నిర్మించబోయే రహదారిపై 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా వీలుంది. ఈ హైస్పీడ్ కారిడార్ ను తొలుత నాలుగు వరుసలుగా నిర్మించి తర్వాత

# హాట్‌హాట్‌గా అసెంబ్లీ సమావేశాలు..

(మొదటి పేజి తరువాయి..)

ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు గట్టి కౌంటర్ ఇచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పాలని.. ప్రభుత్వం ప్రజల లక్ష్యంగా పని చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. ఆరు గ్యారంటీలకు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో కేటాయింపులు పెంచారు.. కానీ అసలు బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించారని విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే దోకా పార్టీగా మారిపోయిందని హరీష్ విమర్శలు గుప్పించారు. ' కాంగ్రెస్ ప్రభుత్వం మా గొంతు నొక్కుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ఉదయం సభను తప్పుదోవ పట్టించారు. ముఖ్యమంత్రికి తొందరపాటు ఎక్కువ. దానివల్ల ఆ కుర్చీ ప్రతిష్ఠ తగ్గుతుంది. సీఎం చెప్పినదాంట్లో వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని లేదు..?. మోటార్లకు మీటర్లు పెడితే పరిమితి పెంచుతామని కేంద్రం లేఖ రాసింది. 6వేల కోట్ల రుణం తీసుకునే అవకాశం ఉన్నా రైతుల కోసం మేము తిరస్కరించాం' అని




హరీష్ రావు అసెంబ్లీ వేదికగా చెప్పుకొచ్చారు.

**మాటల యుద్ధం!**

'మీరు తలక్రిందులుగా తపస్సు చేసినా మేము మోటర్లకు మీటర్లు పెట్టం. మా సీఎం మీటర్లు పెడతామని ఎక్కడైనా చెప్పారా?' అని హరీష్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రశ్నించారు. ఇందుకు మళ్లీ స్పందించిన హరీష్.. 'భట్టి మాటలు వింటే గోబెల్స్ ఉరేసుకునే వారు. బీర్ మీద పన్నులు వేస్తాం అని బడ్జెట్‌లో పెట్టారు. ధరలు పెంచి పేదల రక్త మాంసాలు పెంచుతామని చెప్పారు' అనే విషయాన్ని గుర్తు చేశారు. దీనికి మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ' హరీష్ రావు ఆవు కథ మొదలు పెట్టారు. ఆయనే రిప్లై ఇస్తున్నారు' అని చెప్పుకొచ్చారు.

ఇచ్చి తీరాల్సిందే..!

ఈ మొత్తం వ్యవహారంపై మళ్లీ హరీష్ స్పందించాల్సి వచ్చింది. ' 90లక్షల రేషన్ కార్డులు ఉంటే 500గ్యాస్ సిలిండర్ 40లక్షల మందికే ఇచ్చారు. ఉచితంగానే చేయాలని ప్రతిపక్షంలో ఉండగా రేవంత్, భట్టి, ఉత్తమ్ అన్నారా లేరా..? పేదలకు ఉచితంగా చేయాలి. ఉపాధి హామీ బిల్లులు వెంటనే విడుదల చేయాలి. కేంద్రం నుంచి వచ్చిన ఫైనాన్స్ కమిషన్ బిల్లులు పంచాయితీలకు ఎప్పటిలోగా విడుదల చేస్తారో చెప్పాలి. నియోజక వర్గానికి3500 ఇండ్లు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న చోట కూడా ఇవ్వాలి' అని అసెంబ్లీ వేదికగా హరీష్ డిమాండ్ చేశారు

# వర్షాలతో నేలమ్మ తడిసి ముద్దయ్యింది.

(మొదటి పేజి తరువాయి..)

జిల్లాలోని ఎగువ మానేరు ప్రాజెక్ట్‌లోకి 30 క్యూసెక్కుల వరదనీరు చేరుతోంది. అన్నపూర్ణ ప్రాజెక్ట్‌లోకి 20 క్యూసెక్కులు, మిడ్ మానేరు ప్రాజెక్ట్‌లోకి 293 క్యూసెక్కుల వరదనీరు చేరుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి జిల్లాలోని వాతావరణం ఒక్కసారిగా చల్లబడి ప్రజలకు ఎంతో ఊరటనిస్తే పంటలు దక్కు తాయని రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది. జిల్లాలో ఈ వర్షాకాలం సీజన్‌లో శనివారం వరకు 333.6 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి 414.6 మిల్లీమీటర్లు నమోదైంది. జిల్లాలోని 13 మండలాలు ఉండగా ఎనిమిది మండలాల్లో అధిక వర్షం, ఆరు మండలాల్లో సాధారణ వర్షం కురిసింది. చందుర్తిలో అత్యధిక వర్షపాతం నమోదైంది.

మిడ్‌మానేరుకు గోదావరి జలాలు

కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి గుండెకాయగా మారిన జిల్లాలోని శ్రీరాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్ట్‌లో నీళ్లు అడుగంటి వెలవెలబోతున్న క్రమంలో మళ్లీ గోదావరి జలాలతో జలకళను సంతరించు కోనుంది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ బ్యారేజ్‌లో ఏర్పడిన లోపాలతో సిరిసిల్ల మిడ్ మానేరులోకి నీటి ఎత్తిపోత నిలిచిపోయింది. ప్రస్తుతం 27.5 టీఎంసీల సామర్థ్యం ఉన్న మిడ్ మానేరు ప్రాజెక్ట్‌లో 5.86 టీఎంసీల నీటి నిల్వ మాత్రమే ఉంది. గత సంవత్సరం ఈ సమయానికి 17.14 టీఎంసీల నీరు ఉంది. కాళేశ్వరం జలాలు ఎత్తిపోసే పరిస్థితి లేకపోవడంతో ప్రభుత్వం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి గోదావరి జలాలను తరలిస్తోంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తకుండా నంది మేడారం, నంది పంప్‌హౌస్ నుంచి లక్ష్మీపూర్ గాయత్రి పంప్‌హౌస్ నుంచి మిడ్ మానేరులోకి నీటిని తరలించే ప్రక్రియ మొదలు పెట్టింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మిడ్ మానేరు ప్రాజెక్ట్‌లోకి 293 క్యూసెక్కుల వరదనీరు మానేరు, మూల వాగుల నుంచి వచ్చి చేరుతోంది. మిడ్ మానేరు ప్రాజెక్ట్ నుంచి ఎల్ఎండీ, రంగనాయకసాగర్, కొండపోచమ్మ, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎగువ మానేరు ప్రాజెక్టులకు నీటిని వదిలే అవకాశం ఉంది. జిల్లాలోని అన్నపూర్ణ ప్రాజెక్ట్‌లో 3.50 టీఎంసీలకు 0.75 టీఎంసీల నీరు ఉంది. మిడ్ మానేరు ప్రాజెక్ట్‌లోకి నీటిని నింపడం ద్వారా బ్యాక్ వాటర్‌తో వేములవాడ, సిరిసిల్ల మానేరు వాగులో దాదాపు 18 కిలోమీటర్ల మేరకు నీటి నిల్వలు చేరి భూగర్భ జలాలు పెరగనున్నాయి.

90,286 ఎకరాల్లో సాగు

వర్షాభావ పరిస్థితులతో ఆలస్యంగా ప్రారంభమైన వానాకాలం సాగు అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వానలకం ఊపందుకుంది. 2.42 లక్షల ఎకరాల్లో వివిధ పంటల సాగు అంచనా వేయగా ఇప్పటి వరకు 90 వేల 286 ఎకరాల్లో పంటలు వేశారు. జిల్లాలో వరి, పత్తి సాగు ప్రధాన పంటలుగా ఉన్నాయి. వరి 1.83 లక్షల ఎకరాలకు 41,904 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. పత్తి 49,215 ఎకరాలకు 46,493 ఎకరాల్లో విత్తనాలు వేశారు. ఇతర పంటల్లో 877 ఎకరాల మొక్కజొన్న, 823 ఎకరాల్లో కందులు, 46 ఎకరాల్లో పెసర. 143 ఎకరాల్లో ఇతర పంటలు సాగు చేశారు.

# విద్యుత్ అంశంపై అధికార, విపక్షాల ఆరోపణలు,

(మొదటి పేజి తరువాయి..)

'కరెంటు' వివాదానికి తెరలేపాయి. విద్యుత్ సంస్కరణలు అమలు చేయనందుకు తమ హయాంలో రూ.30 వేల కోట్లు నిధులు కోల్పోయామని ఉదయం హరీశ్‌రావు చెప్పగా.. అసలు బీఆర్ఎస్ సర్కారు 2017లోనే కేంద్రంతో మీటర్ల ఏర్పాటుకు ఒప్పందం చేసుకుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. దీనికి ఆధారంగా నాటి ఒప్పంద పత్రాలను రాత్రి శాసనసభ ముందుంచారు. ఈ సందర్భంగా మాట్లాడారు.

బీఆర్ఎస్ వాదన సత్యదూరం

విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగించే అంశంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న వాదనలు పూర్తిగా సత్యదూరమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. "ప్రధాని మోదీ సమక్షంలో 2017 జనవరి 4న ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు. 2017 జూన్ 30 నుంచి ఆరు నెలల్లోగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్లు బిగిస్తామని, 2018 జూన్ 30లోగా ఫీడర్లకు మీటర్లు పెడతామని, 2018 డిసెంబర్ 31 లోగా 500 యూనిట్లు, ఆపై విద్యుత్ వాడే వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు, 2019 డిసెంబర్ 31 లోపు 200 యూనిట్ల విద్యుత్, ఆపైన వాడే వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు పెడతామని ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందాలను అమలు చేయకపోతే, స్మార్ట్ మీటర్లను బిగించకపోతే.. కేంద్ర ప్రభుత్వం డిస్కంల మీద చర్యలు తీసుకునే అవకాశముంది. ఇప్పుడు వాటి మెడపై కత్తి వేలాడుతోంది. ఇది గత ప్రభుత్వం చేసిన దుర్మార్గం. వాళ్లు, వీళ్లు ప్రేమించుకున్నప్పుడు, సంతకాలు పెట్టుకున్నప్పుడు తెలంగాణ ప్రయోజనాలు కనిపించలేదు. ఎన్నికలు వచ్చేప్పటికి రైతులు ఉరి వేస్తారని తెలిసి దాన్ని దాచిపెట్టారు. ఈ ఒప్పందంతో తెలంగాణ విద్యుత్ సంస్థలను కేంద్ర ప్రభుత్వానికి అప్పజెప్పారు. డిస్కంలకు విధిలేని పరిస్థితిని తెచ్చిపెట్టారు.." అని రేవంత్ మండిపడ్డారు.

### బీఆర్ఎస్ నేతలు క్షమాపణలు చెప్పాలి..

ఉదయ్ ఒప్పందంపై సంతకాలు పెట్టలేదని, మీటర్లు పెట్టబోమని చెప్పామని బీఆర్ఎస్ నేతలు చెప్తున్న మాటలన్నీ అబద్ధాలేనని సీఎం రేవంత్ ఆరోపించారు. "ఈ ఒప్పందంపై అప్పటి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఐఏఎస్ అజయ్ మిశ్రా, సదరన్ డిస్కం సీఎండీ రఘుమారెడ్డి, నార్తర్న్ సీఎండీ ఏ.గోపాల్‌రావుమ సంతకం పెట్టారు. ఇప్పుడు విధిలేక మన వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. అందుకు బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా క్షమాపణలు చెప్పాలి" అని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మేడిగడ్డ సందర్శనపైనా సీఎం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "మేడిగడ్డకు వెళ్లి సెల్ఫీలు దిగారు. సెల్ఫ్ డబ్బా కొట్టుకున్నారు. పదవి పోయినందుకు మీకు తొందర ఉండాలిగానీ.. నాకేమీ తొందరలేదు" అని పేర్కొన్నారు.

### సీఎం రేవంత్‌కు తొందరెక్కువ: హరీశ్‌రావు

సీఎం రేవంత్‌రెడ్డికి తొందరపాటు ఎక్కువని, సభను తప్పుదోవ పట్టిస్తూ మాట్లాడారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఎవరో ఏదో కాగితం తెచ్చిస్తే తొందరపడి మాట్లాడటం వల్ల సీఎం కుర్చీ గౌరవాన్ని తగ్గిస్తుందని.. ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుని మాట్లాడితే హుందాతనం పెరుగుతుందని వ్యాఖ్యానించారు. "నేను ఉదయం మాట్లాడేప్పుడు ఉదయ్ పథకం కింద కేంద్రం బలవంతంగా రూ.9 వేల కోట్ల భారాన్ని రాష్ట్ర సర్కారుపై రుద్దిందని చెప్పాను. కానీ సీఎం రేవంత్‌రెడ్డి ఓ కాగితం తెచ్చి మీరు సంతకాలు పెట్టారు, మీటర్లు పెడుతున్నారంటూ సుదీర్ఘంగా చెప్పారు. అసలు మేం చెప్పిందేంటి? కేంద్రం రూ.30 వేల కోట్లు అప్పు అదనంగా ఇస్తామన్నా.. వ్యవసాయ బోరుబావుల వద్ద మీటర్లు పెట్టబోం, విద్యుత్ సంస్కరణలను ఒప్పుకోమనే చెప్పాం. నాటి సీఎం కేసీఆర్ కూడా అసెంబ్లీలోనే ఈ విషయం స్పష్టం చేశారనే నేను ఉదయం వివరించాను. కానీ సీఎం రేవంత్ ఏదో అనుకుని 'ఉదయ్' కాగితాన్ని తెచ్చి చూపించారు. 2017 జనవరి 4న అందిన ఆ పేపర్‌లో వ్యవసాయ బోరు బావులకు కాకుండా.. అన్నివర్గాల కరెంట్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు బిగించాలని స్పష్టంగా ఉంది. అంటే పాత మీటర్లు ఉన్న చోట కొత్తగా స్మార్ట్ మీటర్లు పెట్టడమే తప్పు.. కొత్తగా మీటర్లు పెట్టే ముచ్చటే అందులో లేదు.." అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

### నేను చెప్పిన 'రూల్స్' పేపర్ వేరు

ఇక తాను చెప్పిన కాగితం కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్ నుంచి 2021 జూన్ 9న వచ్చిందని హరీశ్‌రావు వివరించారు. "దాని ప్రకారం.. ఏ రాష్ట్రాలు ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి మించి అప్పు తీసుకోవాలని అనుకుంటున్నాయో ప్రతిపాదనలు పంపాలని కోరారు. 2022 నుంచి 2025 వరకు విద్యుత్ సంస్కరణలు అమలుచేస్తే.. అరశాతం అదనంగా 4 శాతం జీఎస్‌డీపీ వరకు అప్పు అధికంగా పొందే వెసులుబాటు ఇస్తామని కేంద్రం పేర్కొంది. దానికి ఒప్పుకుంటే తెలంగాణకు రూ.30 వేల కోట్లు సమకూరేవి. అయితే సంస్కరణల్లో భాగంగా డిస్కంల ప్రైవేటీకరణ, వ్యవసాయ బోర్లు, బావులకు మీటర్లు పెట్టడం వంటివి రైతులకు ఇబ్బంది తెస్తాయని గుర్తించి.. ఆ నిబంధనలకు మేం ఒప్పుకోలేదు" అని స్పష్టం చేశారు. కానీ సీఎం సభను, ప్రజలను తప్పుదారి పట్టించే యత్నం చేశారని హరీశ్ ఆరోపించారు. ఈ సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కల్పించుకుని హరీశ్‌రావు వ్యాఖ్యలను ఖండించారు. "ఏదో ఓ కాగితాన్ని చూపుతూ సభను, ప్రజలను సీఎం తప్పుదారి పట్టిస్తున్నారంటూ హరీశ్ మాట్లాడటం సరికాదు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెడతామని సీఎం ఎక్కడైనా చెప్పారా? మీరు తలకిందులుగా తపస్సు చేసినా మేం రైతులకు మీటర్లు పెట్టబోం.." అని పేర్కొన్నారు. వారు డ్రోన్ వినియోగం పై విధాన ప్రదర్శన నిర్వహించడం జరిగింది ,అధమ గ్రోమోర్ ఇతరులు పాల్గొన్నారు .

- జిల్లాలో చెరువులు, కుంటలకు జల కళ
- జోరందుకున్న వ్యవసాయ పనులు
- లక్ష ఎకరాలు దాటిన వరి నాట్లు
- కూలీలకు చేతి నిండా పని

# వారం రోజులుగా వానలే వానలు..

జగిత్యాల, జిల్లా వ్యాప్తంగా కరువు తీరా వాన కురిసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలు మండలాల్లో అధిక వర్షపాతం నమోదైంది. సాధారణం కంటే సగటున సుమారు 27.0 శాతం అధిక వర్షపాతం నమోదైంది. వానాకాలం సీజన్ ప్రారంభమైన నెల రోజులు అంతంత మాత్రంగానే కురిసిన వర్షాలు సుమారు వారం రోజులుగా దంచికొడుతున్నాయి. దీంతో పంటలకు ఉపశమనం కలగడమే కాకుండా చెరువులు, కుంటలు, ఇతర జలాశయాలు నిండుకుండలా కనిపిస్తున్నాయి. ముసురుతో కూడిన వర్షాలు కురుస్తుండడం వల్ల భారీ వరదలు లేకుండా కొద్ది కొద్దిగా నీరు జలాశయాల్లోకి చేరుతోంది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో జూన్ నుంచిసెప్టెంబర్ వరకు వర్షా లు కురుస్తుంటాయి. జూలై మొదటి వారం వరకు జిల్లాలో సాధారణ వర్ష పాతం కంటే తక్కువ రికార్డు అయింది. జిల్లాలో జూన్ నెలాఖరు వరకు 164.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 200.8 మిల్లీ మీటర్లు నమోదైంది. అంటే సాధారణం కంటే సుమారు 36 శాతం ఎక్కు వ వర్షపాతం రికార్డు అయింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో సాధారణం నుంచి అత్యధిక వర్షపాతం నమోదు కావడం గమనార్హం. జూ లైలో ఇప్పటివరకు సాధారణం కంటే 35 శాతం అధిక వర్షపాతం నమో దైంది. జిల్లాలో జూలై మాసంలో ఇప్పటివరకు సాధారణంగా 392.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 528.1 మిల్లీ మీటర్ల వర్షపా తం నమోదైంది. సాధారణంగా కురవాల్సిన వర్షం కంటే 20 శాతం నుంచి 35 శాతం తక్కువ వర్షపాతం నమోదైతే లోటు వర్షపాతంగా వాతావరణ శాఖ భావిస్తుంది. అలాగే కురవాల్సిన వర్షం కంటే 20 నుంచి 59 శాతం వరకు ఎక్కువ వర్షపాతం నమోదైతే అధిక వర్షపాతంగా లెక్కిస్తారు. 60 శాతానికి మించి ఉంటే అత్యధిక వర్షపాతంగా పరిగణిస్తారు.

తొమ్మిది మండలాల్లో అధికం.. అయిదు మండలాల్లో అత్యధికం...

జిల్లాలోని తొమ్మిది మండలాల్లో అధిక వర్షపాతం నమోదైంది. ఇబ్రహీంపట్నంలో 44.0 శాతం, జగిత్యాలలో 31.0 శాతం, కోరుట్లలో 40.0 శా తం, మెట్‌పల్లిలో 39.0 శాతం, కథలాపూర్‌లో 34.0 శాతం, మల్యాలలో 59.0 శాతం, పెగడపల్లిలో 45.0 శాతం, బీమారంలో 53.0 శాతం అధికం గా వర్షపాతం నమోదైంది. అదేవిధంగా మల్లాపూర్‌లో 86.0 శాతం, రాయి కల్‌లో 76.0 శాతం, సారంగపూర్‌లో 69.0 శాతం, మేడిపల్లిలో 62.0 శా తం, కొడిమ్యాలలో 72.0 శాతం అత్యధిక వర్షపాతం నమోదైంది. బీర్‌పూర్, ధర్మపురి, బుగ్గారం, జగిత్యాల రూరల్, గొల్లపల్లి, వెల్గటూరు, ఎండపల్లి మండలాల్లో సాధారణంగా వర్షం కురిసింది.

జోరుగా సాగు పనులు...

జిల్లాలో గడిచిన వారం రోజుల్లోనే ఏకంగా సుమారు సుమారు లక్ష ఎకరాల్లో నాట్లు పడ్డాయి. వానాకాలం సీజన్‌లో ఇప్పటివరకు సుమారు 1.25 లక్షల ఎకరాల వరకు వరి సాగైంది. నెలాఖరు నాటికి రెండున్నర లక్షల ఎకరాలు దాటే అవకాశముంది. అన్ని పంటలు కలిసి జిల్లాలో 4.50 ఎకరాల్లో సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేయగా, ప్రస్తుతం 1.42 లక్షల వరకు సాగవుతోంది. ఇందులో వరి పంటదే సింహభాగం. రైతులు సన్నరకాలు, దొడ్డు రకాలు ఎక్కువ సాగు చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు పత్తి 16,230 ఎకరాలు, కందులు 581 ఎకరాలు, సోయాబిన్ 352 ఎకరాలు, మొక్కజొన్న 28,081 ఎకరాలు, అనుములు 165 ఎకరాలు, చెరుకు 579 ఎకరాలు, పసుపు 6,619 ఎకరాలు సాగు అయింది. అయితే శరవేగంగా నాట్లు పడటంతో యూరియాకు డిమాండ్ ఏర్పడింది. రైతులు అవసరానికి మించి ఒకేసారి కొనుగోలు చేసి నిల్వ చేస్తున్నారు. ఇటు పంటల వివరాలను నమోదు చేసే పనిలో వ్యవసాయాధికారులు నిమగ్నమయ్యారు.

కూలీలకు చేతి నిండా పని...

జిల్లాల్లో వరిసాట్లు వేయడానికి గ్రామాల్లోని స్థానిక మహిళల కూలీలు అధికంగా వస్తున్నారు. వీరితో పాటు ఎప్పటిలాగే యూపీ, ఏపీ, బీహర్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల

జనం రిపోర్టర్

ఆదివారం - 28 - జూలై - 2024

# మేడారం పూజారి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి

## మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క



జూలై 27 జనం రిపోర్టర్ : వనదేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ పూజారి కాక సంపత్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు నిన్న తీవ్ర అస్వస్థతకు గురై మరణించడం భాదకరం అని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని పంచాయతీ రాజ్ శాఖమంత్రి ఒక ప్రకటనలో తెలిపారు

# నష్టపోయిన వారికి ఉచిత ఎరువులు ఇవ్వాలి

## బీజేపీ నాయకులు వెంకట్ రెడ్డి



జూలై 27 జనం రిపోర్టర్ : శనివారం రోజున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత 20 రోజుల నుండి ఎడతెరిపి కురుస్తున్న వర్షాలకు ఈ వారంలో రెండుసార్లు గోదావరి రావడం వల్ల గోదావరి పరిహక ప్రాంత రైతులు పూర్తిగా నష్టపోయినందువలన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని ఇప్పటికే రైతాంగం ఒక ఎకరానికి సుమారుగా 30 నుండి 40 వేలు ఖర్చు పెట్టి ఉన్నారు అలాంటి పత్తి పంటలు వరి పొలాలు రెండుసార్లు గోదావరి రావడం వల్ల ఒకే వారంలో పూర్తిగా నష్టపోయినారు కావున రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మటే స్పందించి వారికి రావలసిన జూన్ నెలలో ఇవ్వాల్సిన రైతు సహాయం తో పాటు ఉచిత విత్తనాలు ఉచిత ఎరువులు నష్టపోయిన రైతులకు సమగ్ర సర్వే చేసి నష్టపరిహారంతో పాటు ఉచిత ఎరువులు ఉచిత విత్తనాలు రైతు భరోస రైతాంగానికి ఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకట్ రెడ్డి డిమాండ్ చేసినారు

# లింగన్న 5వ వర్ధంతి జయప్రదం చెయ్యండి



ఈ నెల 31 న గుండాల జూలై 27 జనం రిపోర్టర్ : మండలం రోళ్లగడ్డ లో నాయకులు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి,ఆదివాసి ముద్దు బిడ్డ,కామ్రేడ్ లిపూనేం లింగన్న 5వ వర్ధంతిని జయప్రదం చేయండి.లి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఆదివాసి ముద్దుబిడ్డ కామ్రేడ్ లింగన్న ఐదో వర్ధంతి సభను గుండాల మండలం రోళ్లగడ్డలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నిర్వహిస్తుందని దీనికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ గుండాల మండలంలో విలేకరుల సమావేశం మండల కార్యదర్శి అరెం నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గౌని నాగేశ్వర్ రావు, ఇల్లందు డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ తుపాకుల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ 2019 జులై 31న కామ్రేడ్ రోల్లగడ్డ వద్ద పట్టుకొని పోలీసులు బూటకపు ఎన్కౌంటర్ చేశారని వారన్నారు కామ్రేడ్ లింగన్న మరణించాయి సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇంకా ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారని వారు తెలియజేశారు. కామ్రేడ్ లింగన్న చంద్ర పుల్లారెడ్డి గారు రూపొందించిన ప్రతిఘటన పోరాట నిప్పురవ్వకు అగ్గి రగిలించడానికి అవసరమైన ఆచరణను అనుసరించి ఆహ్వానించి పనిచేశాడు ఈ దేశ దిశను మార్చడానికి ప్రయత్నించిన నాయకుడని వారన్నారు నూతన ప్రజాస్వామ్యక వ్యవస్థ నిర్మాణం కోసం అంకితమై పనిచేశాడని వారి సందర్భంగా గుర్తు చేశారు.రాంజీ గోండు,బీర్స ముండా,కొమరం భీం,బాటన్న, కోటన్న, కొండన్న, లాంటి సమరయోధుల లాంటి సాయుధ పోరాట మార్గం ఎంచుకున్నాడు.ఆయుధాన్ని అందుకొని గ్రామ పల్లెలను ఏకం చేసి ఉద్యమాలు ఊపిరిగా ప్రజా సమస్యలే ప్రాణంగా దోపిడి పాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేశాడు.కామ్రేడ్ లింగన్న గూడు గూడు నీడలేని పేదవారికోసం పోడు భూములు కొట్టించి వారికి విద్య వైద్యం లాంటి సౌకర్యాల కోసం కొట్లాడే విధంగా చైతన్యం చేసి ప్రజల్ని నడిపించాడని వారన్నారు.కామ్రేడ్ లింగన్న పెట్టుబడిదారుల వ్యతిరేకంగా వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకంగా భూస్వాముల వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాడు.ఈ క్రమంలోని కార్పొరేట్ శక్తుల కన్ను గుండాలలోని కనీసంపదపై అడవి భూములపై పడింది.దీని వ్యతిరేకంగా కామ్రేడ్ లింగన్న ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాలు నిర్వహించాడు.ఎలాగైనా కామ్రేడ్ లింగన్నని అడ్డుపెట్టాలని నెపంతో రాజ్యం పోలీసు ఒకటై కామ్రేడ్ లింగన్నను బూటకపు ఎన్కౌంటర్ చేసింది.పట్టుకొని అరెస్టు చేసే అవకాశం ఉన్నప్పటికీ కావాలనే ఈ రాజ్యం బూటకపు ఎన్కౌంటర్ చేసిందని వారు అన్నారు.కామ్రేడ్ లింగన్న ఆశయాల కోసం మనందరం పోరాడాలని కామ్రేడ్ లింగన్న స్థూపం గుండాల మండలం రోళ్ళగడ్డ వద్ద ఈనెల 31న సంతాప సభను జయప్రదం చేయాలని వారు కోరారు. 29,30,31 తేదీలలో మూడు రోజుల పాటు కామ్రేడ్ లింగన్న వర్ధంతి సభలను జిల్లా వ్యాప్తంగా గ్రామ,గ్రామాన నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశం లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు,పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్షిక రవి,ఈసం కృష్ణ,గడ్డం లాలయ్య,ఈశం మంగయ్య,బాణోత్ లాలు,మాదాల అశోక్, ఆర్ఎం రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల సమస్యలు పరిష్కరించి పరిహారం ఇప్పించండి శ్రీరాంపురం గ్రామస్తులు



ఏలూరు జిల్లా జూలై 27 జనం రిపోర్టర్ : వెలేరుపాడు మండలం శ్రీరాంపురం గ్రామం ఏదైతే ఉందో ఆర్ అండ్ ఆర్ సమస్యల పరిష్కరించమని వేడుకుంటున్నారు తాడువాయి చల్లవారిగూడెం గ్రామం



లో బస్సు సౌకర్యం కల్పించండి, ఆర్ అండ్ ఆర్ కాలనీలో రోడ్డు మరమ్మత్తులు, గ్రామస్తులకు జీవన ఉపాధి లేక అవస్థలు పడుతున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి వాళ్లకి జీవనోపాధి కల్పించి ప్యాకేజీ ఇప్పించమని గ్రామస్తులు వేడుకుంటున్నారు, విలేరుపాడు మండలం నుండి చల్లవారిగూడెం నిర్వాసితుల కాలనీలోకి వచ్చి నానా అవస్థలు పడుతున్నారు, ఉపాధి లేక నూతన ప్రభుత్వం ఏదైతే ఉందో స్పందించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఏదైతే ఉందో చెప్పండి అని గ్రామస్తులు వేడుకుంటున్నారు ఈ కార్యక్రమంలో, గ్రామ ప్రెసిడెంట్, గెల్ల బత్తుల వెంకటేశ్వరరావు, మిరియాల పుల్లారావు డాక్టర్ వర్క సత్యనారాయణ, వలపర్ల వెంకటేశ్వరరావు, మునుపల్లి రామకృష్ణ, కొమ్ము బత్తిన సుధాకర్, బుల్లి రాము గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# నిరంతర వర్షాలు కురుస్తున్న దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలి

## ఇన్స్పెక్టర్ సురేష్



హసన్ పర్తి మండలంజూలై 27 జనం రిపోర్టర్ : హసన్ పర్తి మండలంలోని గ్రామం ముచ్చర్ల లో ఈరోజు నిరంతరం వర్షాలు కురుస్తున్న దృశ్య జాగ్రత్తలు పాటించాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హసన్ పర్తి ఇన్స్పెక్టర్ సురేష్ హాజరై ఆయన మాట్లాడుతూ గత 15 రోజులుగా కురుస్తున్న నిరంతర వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయని చెరువులు కాలువల వద్ద జాగ్రత్తలు వహించాలని, విద్యుత్ కనెక్షన్ల దగ్గర మరియు విద్యుత్ వాడే విషయంలో జాగ్రత్తలు పాటించాలని మట్టి గోడలు పురాతన ఇండ్లలో నివసించేవారు జాగ్రత్తలు పాటించాలని వర్షం పడే సమయంలో వాహనాదారులు జాగ్రత్తలు పాటించాలని మొదలైన విషయాలపై అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సై దేవేందర్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రెవిన్యూ డివిజన్ బస్ డిపో .అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచినా తర్వాత ఏర్పాటు చేస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేని మంత్రి రాజీనామా చెయ్యాలి

## డాక్టర్ జాడి రామరాజు నేత...



ఏటూరునాగారంజూలై 27 జనం రిపోర్టర్ : జులై 27 శనివారం రోజున భారతీయజనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత ఏటూరునాగారం మండల కేంద్రం లో మాట్లాడుతూ నాటి తెరాస పార్టీ నేటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికలు వచ్చినప్పుడు ఏటూరునాగారం బస్ డిపో రెవిన్యూ డివిజన్ గెలుస్తే రెవిన్యూ డివిజన్ ఇంప్లీమెంటేషన్ బస్ డిపో అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన మాట నిలబెట్టుకొని పంచాయతీ రాజ్ శాఖమంత్రి రాజీనామా చెయ్యాలని అన్నారు అదేవిదంగా అసెంబ్లీ ఎన్నికలు అయ్యాక మంత్రి ఏ రోజైన ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ %ఽ% బస్ డిపో గురించి మాట్లాడిన చరిత్ర ఉన్నదా అన్నారు ఇప్పటికైనా ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు ఆలోచించండి కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచాయతీ రాజ్ శాఖమంత్రి ఇప్పుడు స్థానిక ఎన్నికలు వస్తున్నాయి కాబట్టే ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలను నమ్మించి ఓట్లు పొందడం కొసం రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ చైర్మన్ లేక పోతే ఆర్ టి సి యం డి ని కలిచినట్టు లేక రెవిన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి రెవిన్యూ డివిజన్ఇంప్లమెంటేషన్ చెయ్యమని కోరింది అని కాంగ్రెస్ నాయకులు వాట్సాప్ లో ప్రచారం చెయ్యడానికి సిద్ధంగా ఉంటారనేది ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు గమనించాలని బీజేపీ కిసాన్ మోర్చా ఆదిలాబాద్ ఇంచార్జి డా జాడి రామరాజు నేత అన్నారు అదేవిదంగా ఉమ్మడి అధ్రప్రదేశ్ లో కానీ నేటి తెలంగాణ లో నైనా ఈ ప్రాంతంలో ఆదివాసీ దళిత బహుజన ప్రజలు ఓట్లేస్తే గెలిచి ఎమ్మెల్యే అయ్యారు నేడుఈ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు ఓట్లు వేస్తే గెలిచి మంత్రిగా భాధ్యతలు స్వీకరిస్తున్నా మంత్రికిపక్క రాష్ట్రం నుండి వచ్చిన గొట్టే కోయలు బాగుండాలి వాళ్ళ పిల్లలు బాగుండాలి వాళ్ళు కొట్టుకొని సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలి వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు గొట్టెకోయాలకు రాకుండ గూడెంలలో తిరుగండి అని డాక్టర్లకుఆదేశాలు జరిచేసిన మంత్రి కి ములుగు నియోజకవర్గం నుండి నిన్ను నాయకురాలు చేసిన ఆదివాసీలు దళిత బహుజన వర్గాల ప్రజలకు ఏమైనా పర్వాలేదు అన్నట్టు మాట్లాడుతూ ఉన్నా మంత్రికి ఈ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు అవసరం లేదాఅన్నారు

# పోలీస్ స్టేషన్ సందర్శించిన డిఎస్పి వై. శృతి



ఆమదాలవలస జూలై 27 జనం రిపోర్టర్ : సర్కిల్ పోలీస్ స్టేషన్ కి ఈ రోజు డిఎస్పి వై శృతి సందర్శించారు సందర్శించిన భాగంగా పోలీస్ స్టేషన్లో కేసులకు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రాత్రివేళ పెట్రోలింగ్ పై పలు సూచనలను సూచిస్తూ మహిళపై ఎటువంటి దాడులు జరగకుండా మహిళా సంరక్షణపై లా అండ్ ఆర్డర్ ను పోలీస్ శాఖ పరమైన చర్యలు చేపట్టాలని తెలియజేస్తూ సిఐ దివాకర్ యాదవ్ ఎస్ ఐ కె. వెంకటేష్ లకు కోరారు.

# పంచాయతీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేదు..!!

వికారాబాద్ జిల్లా జూలై 27 జనం రిపోర్టర్ : తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ మోగనున్న ఎన్నికల నగారా! గ్రామ పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం.. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్.పంచాయతీ ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఈ రోజు సీఎం అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే సర్పంచ్ ల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావొస్తుందన్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుండా గత రిజర్వేషన్లలే కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఆగస్టు నెలలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్కతో పాటు అధికారులు పాల్గొన్నారు.

# లక్ష్యాలకు అనుగుణంగా సీఎంఆర్ ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలి..!!

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మిల్లర్లకు సూచించారు..!!



వికారాబాద్ జిల్లా జూలై 27 జనం రిపోర్టర్ : వికారాబాద్ జిల్లా పరిధిలోని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సీఎంఆర్ డెలివరీలో ఆలస్యంపై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్లతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిల్లు పట్టిన బియ్యాన్ని (సీఎంఆర్) ఎఫ్.సి.ఐ కి నిర్ణీత సమయంలో చేరవేయడంలో అలసత్వం వహించకూడదన్నారు2021-22 ఖరీఫ్ సీజన్ సంబంధించి సీఎంఆర్ ను ఆగస్టు 15 లోపు అందించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా 2022-23 ఖరీఫ్ సీజన్ కి సంబంధించి సెప్టెంబర్ మొదటి వారంలోగా సీఎంఆర్ ను ఇచ్చేలా మిల్లర్లు కృషి చేయాలని తెలిపారు. మిల్లర్లు నిర్ణీత సమయానికి సీఎంఆర్ ను ఇవ్వకపోవడం వల్ల సమయాన్ని పెంచుతూ పోవడం సరి అయిన విధానం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. మిల్లర్ల యాజమాన్యాలు, యూనియన్ నాయకులు కలిసి ఒక్క తాటి పైకి



వచ్చి సీఎంఆర్ ను నిర్ణీత గడువులోగా పూర్తి అయ్యేలా చూడాలని ఆయన తెలిపారు. రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారులు సమిష్టిగా పని చేస్తూ సీఎంఆర్ లక్ష్యాలను అధిగమించాలని ఆయన సూచించారు.జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ లక్ష్యాలకు అనుగుణంగా మిల్లింగ్ అయ్యేలా డిప్యూటీ తహసీల్దారులు తమ కార్యచరణను రూపొందించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. డిప్యూటీ తాసిల్దారులు తమ రోజువారి టూర్ డైరీలలో ఏఏ మిల్లులను సందర్శించారో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, జిల్లా మేనేజర్ సుగుణ బాయ్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బాలేశ్వర్ గుప్తా, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్లు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ లో మెడికల్ చెకప్ ల రద్దు,2023 అగ్రిమెంటు అమలుకై, భారీ వర్షంలో బ్లాక్ బ్యాడ్జీలతో నిరసన....

## మెడికల్ చెకప్ లరద్దుకై ఎన్టిపిసి యాజమాన్యానికి ఏఐటీయూసీ కడారి సునీల్ హెచ్చరిక...




రామగుండం జూలై 27 జనం రిపోర్టర్ : ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మికులకు మెడికల్ చెకప్ లు వెంటనే రద్దుచేసి 2023 ఆగస్టులో కార్మికుల డిమాండ్స్ అగ్రిమెంటు ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని ఎన్టీపీసీ యాజమాన్యం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ, శనివారం లేబర్ 2గేట్ ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బ్లాక్ బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ హాజరై మాట్లాడుతూ.ఎన్టిపిసి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల పట్ల వివక్షత చూపిస్తుందని, కాంట్రాక్ట్ కార్మికులకు మెడికల్ చెకప్ లు నిర్వహించే యాజమాన్యం, అధికారులకు హెచ్ఆర్ డిపార్టెంట్కు మెడికల్ చెకప్ లు ఎందుకు పెట్టడం లేదని సూటిగా ప్రశ్నించారు. మెడికల్ చె కప్పుల భయభ్రాంతులకు గురవుతున్న కాంట్రాక్టు కార్మికులు పిట్టల్లా రాలిపోతున్నారని అన్నారు. కాంట్రాక్టు కార్మికుల మరణాలు ఎన్టిపిసి యాజమాన్యం చేస్తున్న హత్యలే అని ఆరోపించారు.2023 ఆగస్టులో అలవెన్స్ పై అగ్రిమెంటు అయితే ఇంతవరకు ఒక వెయ్యి ఇరువది. 1020 అమలుకు నోచుకోలేదని అన్నారు. 2023 ఆగస్టులో ఒప్పందం అగ్రిమెంట్ అయితే ఇంతవరకు అగ్రిమెంటు అమలు చేయకపోవడానికి కారణాలు ఏమిటి...? అని సూటిగా ప్రశ్నించారు.డిపెండెంట్ కింద జాబులు ఎక్కిన కార్మికులకు ఫుల్ అలవెన్స్ ఇవ్వటం లేదని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు.ప్రమోషన్ పాలసీ అమలు కాని కార్మికులకు సర్వీస్ వెయిటేజ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎస్పీలో డీజీఎం, కార్మికులతో వెట్టిచాకిరి చేయించడం వెంటనే బంధు చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ చెకప్ లు రద్దుచేసి 2023 ఆగస్టు ఒప్పందాన్ని వెంటనే అమలు చేయక పోతే భవిష్యత్తు ఉద్యమాలు ఉధృతం అవుతాయని, దానికిపూర్తి బాధ్యత యాజమాన్యం వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి క్యాజువల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రెడ్డపాక లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మహాదేవుని శంకర్, నాయకులునారాయణ, రాంబాబు, మదర్,సుబ్బరాజు, చంద్రయ్య, శాంతయ్య, పి.శంకర్, శ్రీనివాస్ కనకయ్య,సత్యం, ఈ.మల్లేష్, పోశం, రాజు పాల్గొన్నారు.

# పొంగుటూరు హై స్కూల్ లో కూటమి ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్లు పంపిణీ



కొయ్యలగూడెం జూలై 27 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం పొంగుటూరు గ్రామంలో జడ్పీహెచ్ హై స్కూల్ లో కూటమి ఆధ్వర్యంలో కిట్లు పంపిణీ చేశారు అలాగే మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది స్కూల్ విద్యార్థులకు బ్యాగులు బుక్స్ యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంలో జనసేన మండల మండల ప్రెసిడెంట్ తోట రవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది, అలాగే హై స్కూల్ తరపున ఎస్ పి ఎల్ గా ఎన్నికైన అక్షయకి వెయ్యి రూపాయలు వాసిరెడ్డి సుబ్బారావు ఆర్థిక సహాయం అందించారు, ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు మాట్లాడుతూ హై స్కూల్ కి ఏ అవసరం ఉన్న కూటమి ఎప్పుడు కూడా ముందుంటుందని అన్నారు స్కూల్ కి ఏసమస్య వచ్చినా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి



సమస్య పరిష్కరిస్తామని మండల ప్రెసిడెంట్ తోట రవి ఈ కార్యక్రమంలో గ్రామ హామీ ఇచ్చారు అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ జనసేన అధ్యక్షుడు జాలం భాస్కరరావు, కాసగాని గోపాలకృష్ణ మాజీ సర్పంచ్, వాసిరెడ్డి సుబ్బారావు, సీనియర్ నాయకులు, ప్రగడ రమేష్, మండల ప్రచార కార్యకర్త జనసేన, పసుపులేటి రమణ, టిడిపి సీనియర్ నాయకులు, హై స్కూల్ ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయండి....

## సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్....



రామగుండం జూలై 27 జనం రిపోర్టర్ : రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె వంద రోజుల్లో ఆరు గ్యారంటీ లను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి రావడం జరిగిందని, ఈ ఎనిమిది నెలల్లో కేవలం మహాలక్ష్మి పథకం కింద బస్ సౌకర్యం మహిళలకు ఉచితంగా రవాణా కల్పించారని, అదేవిధంగా రేషన్ కార్డు కల్గి ఉన్న వారికి రెండు వందల యూనిట్ల విద్యుత్ వాడుకున్న వారికి జీరో బిల్లు వస్తుందని తెలిపినా, అది అందరికీ రావడం లేదని, కొంతమంది కే వస్తుందని, అందరికీ వచ్చే విధంగా వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా రేషన్ కార్డు కల్గిన వారికి ఐదు వందల రూపాయల కు గ్యాస్ ఇస్తామని చెప్పారని, ఇది కూడా చాలా మంది కి రావడం లేదని, అందరికీ వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళ కు 2500 రూపాయలు ఇస్తామని చెప్పారని, అది ఇంత వరకు అమలు కావడం లేదని, దానిని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఆసరా పెన్షన్ పై ఆధారపడి జీవిస్తున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు ఇంకా అనేక మంది పేదలు ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్షన్ రెండు వేల రూపాయలు ఇస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నాలుగు వేల రూపాయలు పెంచి అర్హులైన వారికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా స్వంత ఇంటి పథకం సాధ్యమైనంత తొందరగా అమలు చేయాలని, ఎందుకంటే చాలా మంది ప్రజలు స్వంత ఇల్లు లేక వేలాది రూపాయలు చెల్లించి అద్దెకు ఉంటున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల ను పూర్తి నిర్మాణం చేపట్టి ఎంపికైన లబ్ధి దారులకు అందించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడిచినా ఇచ్చిన హామీలను అమలు చేయక పోవడం మూలంగా ప్రజల్లో అసంతృప్తి ఏర్పడుతుందని, కనుక వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరిచి ఆదుకోవాలని ఆయన కోరారు.

# రాష్ట్ర మంత్రులకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



వేలేరుపాడుజూలై 27 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా వెలేరుపాడు మండలంలో పర్యటించిన మంత్రులను ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అలాగే ముంపు గ్రామాలను క్షుణ్ణంగా పరిశీలించారు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని త్వరలోనే పక్కా ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు, కుక్కునూరు మండలంలో దాచారం గ్రామం పర్యటించి ఆర్ అండ్ ఆర్ ముంపు గ్రామాలను పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి అచ్చం నాయుడు మాట్లాడుతూ నిర్వాసితులకు నూతన ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు వరదలు తగ్గి సాధారణ పరిస్థితి వచ్చే వరకు కాలనీలో ఉండొచ్చు అని అన్నారు ఇక్కడ ఉన్నన్ని రోజులు అధికారులు అన్ని సౌకర్యాలు కల్పిస్తారని ఆయన హామీ ఇచ్చారు వరద బాధితుల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి సీఎం చంద్రబాబు నాయుడు 3000 వేల రూపాయలు ఇవ్వాలని ఆదేశించారు పెదవాగు ప్రాజెక్టు ఐదేళ్లు జగన్ సర్కార్ చూపిన నిర్లక్ష్యం వలనే ప్రాజెక్టుకు గండి పడిందని మంత్రులు ఆరోపించారు ముంపు పర్యటిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సకాలంలో స్పందించి పునరావా కేంద్రాలకు తరలించడం వల్లే ఈరోజు మేము మేమంతా బ్రతికున్నామని గ్రామస్తులు మంత్రులకు విన్నవించుకున్నారు కార్యక్రమంలో మంత్రి అచ్చం నాయుడు, నిమ్మల రామానాయుడు, పార్థసారథి, చింతమనేని ప్రభాకర్ ,వంగలపూడి అనిత, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జిల్లా ఇంచార్జ్ గన్ని వీరాంజనేయులు, ఉభయగోదావరి జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి గడ్డమడుగు రవికుమార్, కుక్కునూరు మండల అధ్యక్షులు మునిసెట్టినాగు , వేలేరుపాడు అధ్యక్షుడు అశోక్ , యుగంధర్ , ఆదినారాయణ,అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు

# సింగరేణి ఏరియా హాస్పిటల్ లో ఎం.ఆర్.ఐ స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేయండి....

## -హాస్పిటల్ లో స్పెషలిస్టు డాక్టర్ లను నియమించి మెరుగైన వైద్యం అందించండి....
## -గోదావరిఖని హాస్పిటల్ కి వచ్చిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ కు వినతి పత్రం ఇచ్చిన ఏఐటియుసి నాయకులు.....



రామగుండం **జూలై 27 జనం రిపోర్టర్ :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో ఉన్న హాస్పిటల్ లో ఎం.ఆర్.ఐ స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేయడంతో పాటు స్పెషలిస్ట్ డాక్టర్ లను నియమించి ,కార్మికుల కు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందించాలని సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కు పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం సింగరేణి ఏరియా హాస్పిటల్ సందర్శనకు వచ్చిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుజాత కు, ఏఐటియుసి ఆర్జీ వన్ నాయకులతో పాటు ఏరియా హాస్పిటల్ డిపార్ట్మెంట్ కమిటీ నాయకులతో కలిసి హాస్పిటల్ లో కార్మికులు, ఉద్యోగులు, వైద్య సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని, పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఏరియా హాస్పిటల్ లో చికిత్స కోసం వస్తున్న కార్మికులు వారి కుటుంబ సభ్యులు వైద్యం కోసం వస్తె వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఏరియా హాస్పిటల్ లో నిర్వహించకుండా బయటికి పంపిస్తున్నారని, హాస్పిటల్ లో లక్షల రూపాయలు ఖర్చు చేసి తెప్పించి న వివిధ రకాల స్కానింగ్ మిషన్ లు ఉన్నప్పటికిని కొన్నింటిని టెక్నిషియన్స్ లేక మరి కొన్నింటికి టెక్నిషియన్స్ ఉండి వాటిని ఉపయోగించడం లేదని, దీని వల్ల పేషేంట్లు బయటికి వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేసి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుంటున్నారని, ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన తెలిపారు. సింగరేణి ఏరియా హాస్పిటల్ అన్ని విభాగల్లో సరిపడా డాక్టర్ లు నర్సులు లేరని వెంటనే నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.హాస్పిటల్ లో ఉన్న అన్నిరకాల మిషన్లు వాడుక లోకి తేవాలని, హాస్పిటల్ లో ఉన్న అన్ని విభాగాలను ఆధునికరించాలని ఆయన డిమాండ్ చేశారు. పిజియో థెరిపి రూం విశాలంగా ఉండాలని తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో హాస్పిటల్ డివైసిఎంఓ కిరణ్ రాజ్, ఏఐటీయూసీ ఆర్జీ వన్ బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరీ రంగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మాదన మహేష్, నాయకులు బోగ సతీష్ బాబు, దాసరి అనిల్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు పెంచి సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు న్యాయం చేయండి....

## ఐఎఫ్టియు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, రాష్ట ఐఎన్టి యుసి నాయకులు బి జనక్ ప్రసాద్ కి వినతి పత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు....



రామగుండం **జూలై 27 జనం రిపోర్టర్ :**వేతనాలు పెంచి సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, రాష్ట్ర ఐఎన్టీయుసి నాయకులు బి జనక్ ప్రసాద్ కి శనివారం ఓ సీ-2 లో కాంట్రాక్ట్ కార్మికులు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా సింగరేణి కాంగ్రెస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు అధ్యక్షులు మంగీలాల్ మాట్లాడుతూ. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల ఆర్థిక పరిస్థితి బ్రతుకులు సింగరేణిలో ఎంతో అనుభవం ఉన్న జనక్ ప్రసాద్ కి తెలియనివి కావని "సమస్యలు బారెడు- సంపాదన మూరెడు" అన్నట్లుగా కాంటాక్ట్ కార్మికులు ఏటికి ఎదరీదుతున్న సందర్భంలో మా బ్రతుకులు బాగు చేసేటందుకు ఎవరో ఒకరు రాకపోతారా...? అని ఎదురుచూసే సమయంలో , రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జనక్ ప్రసాద్ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ గా పదవీ బాధ్యతలు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు,ఆర్థికంగా వెనకబడినపరిస్థితి మాది,మాదీ దయనీయ స్థితి అని అన్నారు. దయచేసి సింగరేణి కాంటాక్ట్ కార్మికులు బ్రతుకులు బాగు చేసేదందుకు హై పవర్ కమిటీ వేతనాలు గాని , రాష్ట్ర ప్రభుత్వ 22 జీవో గాని ఏదో ఒకటి అమలు చేసి, వేతనాలు పెంచాలని నిండు సభలో కోరామన్నారు. జనక్ ప్రసాద్ సానుకూలంగా స్పందించారని త్వరలో కాంటాక్ట్ కార్మికులు శుభవార్త వింటారని, హామీ ఇచ్చారని మంగీలాల్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహ మండలి చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా, కాంట్రాక్ట్ కార్మికులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓసి-2 కాంట్రాక్ట్ కార్మికులు మాలోత్ రవి, ఎం రాజు ,కె సమ్మయ్య, సతీష్ ,వరప్రసాద్ ,జె సామేలు ,ఈ నరేష్, పి కరంచంద్, జి శ్రావణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కిర్లంపూడి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట ,**జూలై 27 జనం రిపోర్టర్ :** కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామానికి చెందిన మాజీ నీటి సంఘం అధ్యక్షులు కాకిలేటి రాయుడు గారి భార్య గ్రామ రేషన్ డీలర్ కాకిలేటి భాగ్యమతి ఇటీవలే మృతి చెందడంతో శనివారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ వారి కుటుంబాన్ని పరామర్శించి భాగ్యమతి చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించి వారి కుమారుడు టిడిపి యువనేత కాకిలేటి బుజ్జిని ఎస్ తిమ్మాపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త సోమ నారాయణరావు సోదరుడు సుబ్బారావు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని గోనేడ గ్రామానికి చెందిన దూలం శ్రీహరి తనయుడు జ్యోతి బాబు మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోట రవి, తోట గాంధీ, వీరం రెడ్డి కాశిబాబు, చదరం చంటిబాబు, నీలం శ్రీను, కాకిలేటి రాయుడు, కంద అప్పన్న, కంచుమర్తి రాఘవ, కాకిలేటి జయబాబు, గూడే బాల, కంద సత్యానందం, నామసాని త్రాసు, సోము నారాయణరావు, కానూరి కాసులు, గారగ గోవిందు, బొజ్జపు శ్రీను, అల్లుమల్ల బాబి, కాసా సంతోష్, అల్లుమల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జె.కొత్తూరు ఎంపీపీ స్కూల్లో విద్యార్థిని, విద్యార్థులకు కిట్స్ పంపిణి



కాకినాడ జిల్లా, జగ్గంపేట , **జూలై 27 జనం రిపోర్టర్ :** జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామంలోని ఎంపీపీ స్కూల్లో విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ లను జె.కొత్తూరు టీడీపీ నాయకులు చల్లా రామ్మూర్తి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా చల్లా రామ్మూర్తి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చిన్న తనం నుండే మంచి నడవడికను అలవరచుకోవాలని, చక్కగా చదువుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నకిరెడ్డి నాగేశ్వరరావు,ఎంపీటీసీ మడగల పెద్దకాపు,టీడీపీ గ్రామ అధ్యక్షులు చింతల కన్నారావు,ఉప సర్పంచ్ సైనం శ్రీను, అడపా సీతారామ్మూర్తి,టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు నకిరెడ్డి సూర్యావతి,దంట కామరాజు,గంటా పకీర్,టీడీపీ యువనాయకులు అడపా తాతాజీ, బద్ది సురేష్,తిప్పన సత్యవతి,నకిరెడ్డి మాతేశ్వరరావు (శివ), నకిరెడ్డి రాంబాబు, గూడూపు అప్పారావు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట ,**జూలై 27 జనం రిపోర్టర్ :** జగ్గంపేట గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బోండా వీరభద్రరావు ఇటీవలే మరణించడంతో వారి కుమారుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త బోండా కృష్ణమోహన్ ను అదే గ్రామానికి చెందిన బోండా వెంకట రామం అనే రఘు తల్లి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, బోండా రాజేష్, మారిశెట్టి రాధా, రాయి సాయి, కోడూరి రమేష్, నండ్ల చిరంజీవి, బందారు నాని, నే దూరి గణేష్, గెద్దమూరి బాబ్జి, తులా నరసింహారావు, పత్తి భీమేశ్వరరావు, వాకా గోవిందరెడ్డి, పాల్గొన్నారు.

# సైన్స్ విద్యకు బయోఫోర్ యొక్క సహకారం



పటాన్చెరు **జూలై 27 జనం రిపోర్టర్ :** బయోఫోర్ ఇండియా ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాదులో కార్పొరేట్ కార్యాలయాన్ని కలిగి ఉన్న ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో ప్రధాన సంస్థ. డాక్టర్ జగదీష్ బాబు రంగిశెట్టి మరియు డాక్టర్ మాణిక్ పుల్లగుర్ల యొక్క చురుకైన నాయకత్వం మరియు దృష్టిలో బయోఫోర్ అనేక సానుకూల మార్గాల్లో సమాజానికి తిరిగి ఇవ్వడానికి చురుకుగా ప్రయత్నిస్తోంది. చుట్టుపక్కల ప్రభుత్వ పాఠశాలల్లోని తొమ్మిది మరియు పదో తరగతి విద్యార్థులకు ప్రాక్టికల్ కెమిస్ట్రీ పరిజ్ఞానాన్ని అందించడం ఇటీవలి కార్యక్రమాలలో ఒకటి, తద్వారా ఈ విద్యార్థులు సైన్స్ అప్లికేషన్ పట్ల చురుకైన ఆసక్తిని పెంపొందించుకోవచ్చు. ఈ చొరవకు కెమిస్ట్రీ ఆన్ వీల్స్ అని పేరు పెట్టారు మరియు విద్యార్థుల కోసం విద్యార్థులచే విద్యా ప్రక్రియగా పదకొండు మరియు పన్నెండవ తరగతిలోని ఇతర విద్యార్థులతో భాగస్వామ్యం చేయబడుతోంది. ఈ చొరవలో బయోఫోర్‌కు సహాయం చేయడానికి ప్రసిద్ధ పాఠశాలల విద్యార్థులు కొందరు ముందుకు వచ్చారు. ఈ కార్యాచరణను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు విస్తృతంగా స్వాగతించారు మరియు వారు కెమిస్ట్రీ ల్యాబ్‌లపై ఆసక్తి చూపుతున్నారు. బయోఫోర్‌లోని పరిశోధనా శాస్త్రవేత్తలు మరియు ఇతర మేనేజ్‌మెంట్ బృందం సభ్యులు ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్, ముత్తంగి, రుద్రారం, చిట్కుల్ మరియు చేర్యాల్‌లోని (జెడ్ .పి .హెచ్ .ఎస్)ఇప్పటికే 350 మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ది పొందారు. బయోఫోర్ ఈ చొరవను ముందుకు తీసుకువెళ్లడానికి స్థానిక ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను పెంచడంతో భాగస్వామిని లక్ష్యంగా పెట్టుకుంది.

# అయ్యో... కలం కూలీలూ... ఏజెన్సీలో చిక్కుకున్న 30 మంది జిల్లా జర్నలిస్టులు



విలేరుపాడు **జూలై 27 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా వెలేరుపాడు కుక్కునూరు మండలాల్లో మంత్రుల పర్యటన జరిగింది ముంపు గ్రామాల్లో పర్యటించారు ఈ కార్యక్రమంలో విధి నిర్వహణలో విలేఖరుల శ్రమ ఏంటో ఈ ఘటన నిరూపిస్తుంది. ఆకలి తెలీదు.. దప్పిక ఉండదు. ఇంటి దగ్గరు భార్య పిల్లలు తిన్నారో? లేదో గుర్తుకు రాదు. ఒకటే ధ్యాస. ప్రజల కష్టాలు గుర్తించాలి. మంత్రుల ఊరట ఏంటో తెలుసుకోవాలి. ఇదే లక్ష్యంతో గోదారి నది ఉగ్ర రూపంలో ఉరకలేస్తుంటే.. ముంపు ప్రాంతాల్లో జనం ప్రాణాలు ఉగ్గబట్టి ఉక్కిరి బిక్కిరి అవుతుంటే.. పరామర్శలకు బయలుదేరిన మంత్రుల కార్యక్రమ కవరేజికి వెళ్లిన 30 మంది ఏలూరు జిల్లా జర్నలిస్టుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. వేలేరుపాడు మండలం





కన్నాయిగుట్ట డీపీఆర్ఓ ఏర్పాటు చేసిన ఆర్టీసీ లగ్జరీ బస్సు రివర్స్ చేస్తుండగా గోతిలో ఇరుక్కుంది అటు వైపు వర్షం, ఇటు వైపు నిండు గోదావరి, వరద పెరిగితే ఏమీ జరుగుతుందోనని అర్థం కాని స్థితి. మార్గమధ్యలో చిక్కుకున్న జర్నలిస్టులకు ఎన్డీఆర్ ఎఫ్ దళమే దిక్కు. మధ్యలో ... ఫోటోలు పెట్టండి. వార్త ఇవ్వండి అని నెట్ వర్క్ ఇన్ చార్జీల హుకుం. జీతాలు సకాలంలో ఇస్తారా? ఆ ఒక్కటీ అడక్కూడదు. యాడ్ లు తేవాలి. క్యాష్ అండ్ క్యారీ అయితే కంపెనీకి మరీ మంచిది. ఇదీ మన జర్నలిస్టుల బతుకు.

# పాలకుర్తి మండల కేంద్రంలో మఖాన్ సింగ్ సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం...

## -ఎమ్మెల్యే సతీమణి మానాలి ఠాగూర్...



రామగుండం **జూలై 27 జనం రిపోర్టర్ :** పాలకుర్తి మండల కేంద్రంలో మఖాన్ సింగ్ సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం. ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనలి ఠాగూర్ మాట్లాడుతూ. ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనే రాజ్ ఠాకూర్ సంకల్పంతో, ప్రజలలో ప్రివేంటివ్ కేర్ మీద అవగాహన కల్పించాలని, వ్యాధుల బారిన పడక ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాలనే లక్ష్యంతో మెడికల్ క్యాంపు లు ప్రారంభించామని ,అదేవిధంగా వర్షాకాలం ప్రజలు బయటికి వెళ్లే పరిస్థితి లేరు, వర్షాకాలంలో ప్రజలు కూడా అనేక వ్యాధులతో బాధపడుతున్న విషయం తెలుసుకొని, ఈ యొక్క రామగుండం నియోజకవర్గం లో వైద్య శిబిరాన్ని ప్రతిచోట్ల ముందుగా ఏర్పాటు చేసుకుంటూ మండలంలో ప్రతి గ్రామాలలో కూడా ముందు ముందుగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నాం, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన కూడా మా దృష్టికి తీసుకురావాలా, ప్రజల క్షేమం కొరకు ప్రజల మేలుకొరకు ఆలోచన చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి రాజ్ ఠాకూర్ తెలిపారు. డాక్టర్లకు ఎలాంటి సౌకర్యం కావాలన్నా ప్రజలకు సేవ చేయడానికి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని, అదేవిధంగా వైద్యులను దగ్గర వుండి వాళ్ళ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వాళ్ళకి తగ్గట్టు మెడిసిన్స్ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం పబ్లిక్ స్కూల్'లో బోనాల వేడుకలు

## - ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రత్యూష-ప్రవీణ్ రెడ్డి దంపతులు



పటాన్చెరు **జూలై 27 జనం రిపోర్టర్ :** జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తికి చెందిన బొల్లారం పబ్లిక్ స్కూల్లో శనివారం బోనాల పండుగ ఉత్సవాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ యువత నాయకుడు ప్రవీణ్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని, ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదన్నారు. బోనాలతో ప్రకృతిని పూజించడం మన సంప్రదాయమన్నారు. సందర్భానుగుణంగా అద్భుత కార్యక్రమాలను రూపకల్పన చేస్తున్న ప్రిన్సిపల్ ప్రభు గారిని అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రవీణ్ రెడ్డి దంపతులను పాఠశాల యజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన బోనాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు స్థానికులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో సఖిల సౌకర్యాలతో విద్యను అందించటం సంతోష దాయకం. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి...

## ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు



కర్లపాలెం మండలం**జూలై 27 జనం రిపోర్టర్ :** కొత్త నందాయపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోనిగల జ్యోతి అధ్యక్షతన జరిగిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కర్లపాలెం మండల విద్యాశాఖాధికారి విజయశ్రీ, నల్లమోతువారిపాలెం సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు, బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మరియు సర్పంచ్ శ్రీమతి ఆట్ల వేంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం అవ్వటం చాలా సంతోష దాయకం అన్నారు. ఎంపీటీసీ తాండ్ర విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించి పాఠశాలలో అవలంభిస్తున్న విద్యా విధానం మరియు మధ్యాహ్న భోజన పథకం పై వాకబు చేశారు. పాఠశాలకు సొంత భవనం లేక పోవటం భాదాకరమని తెలియ జేశారు. పాఠశాల భవన నిర్మాణం కొరకు గతంలో అప్పటి ఎంఎల్ఏ కి అధికారులకు సర్పంచ్ గారి ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేసినా ఫలితం శూన్యం అని విచారం వ్యక్తం చేశారు. మండల విద్యాశాఖాధికారి విజయశ్రీ గారి సూచనల మేరకు తిరిగి మరలా గ్రామ పెద్దలతో కలిసి వినతి పత్రాలు అందజేస్తాము అని తెలియ జేశారు. విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలు మరియు పథకాలతో చక్కగా చదువుకొని భారత దేశ అభివృద్ధికి పాటుపడాలి అని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పథకాలు వాటి ప్రయోజనాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ లక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# డయాల్ 100,112కి కాల్ చేస్తే తాము సురక్షితం అనే భావన, విశ్వాసాన్ని ప్రజలకు మరింత పెంపొందించాలి.....

## -పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్....



రామగుండం **జూలై 27 జనం రిపోర్టర్ :** రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల పరిధిలోని డీసీపీ, ఏసీపీ, సీఐ, ఎస్ఐ లు బ్లూకోల్ట్స్, పెట్రో కార్ సిబ్బందితో డయాల్ 100,112 కాల్స్ పై స్పందన వారి పనితీరు పై జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా సిపి మాట్లాడుతూ. డయాల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా, తక్షణమే స్పందించి ప్రజల సమస్యలను చట్టపరిదిలో తీర్చాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విసేబుల్ పోలీసింగ్, ప్రోఆక్టివ్ పోలీసింగ్ ఉండాలి, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ సిబ్బంది స్కూల్స్, కాలేజీలు, బస్టాండ్, రద్దీ ప్రాంతాల్లో, విసబుల్ పోలీసింగ్ పెట్రోలింగ్ నిర్వహించాలి. సమస్యాత్మక, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలేత్తే, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలు, ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రాంతాలను ఎస్ హెచ్ ఓ లు సందర్శించాలి. శాంతి భద్రతల పరిరక్షణ, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో డయాల్ 100, 112 టోల్ ఫ్రీ ద్వారా వచ్చిన కాల్స్ పై సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు సిబ్బందిపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా సత్వర స్పందన, అత్యున్నత ప్రమాణాలను పాటించాలని సూచించారు. డయాల్ 100,112 హెల్ప్ లైన్ ద్వారా వచ్చిన కాల్స్ పై సత్వరమే స్పందించి, చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది అని ఆపదలో ఉన్న బాధితులు పోలీసుల సహాయం కోసం డయల్ 100 కి ఫోన్ చేస్తారని ప్రతి పోలీసులు గుర్తించాలి, డయాల్ 100,112 వచ్చే ఫోన్ కాల్ విషయంలో ఎస్ఐ, సీఐ ఏసీపీ ల పర్య వేక్షించాలన్నారు . డయల్ 100 కాల్స్ పై



ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని బాధితులకు అందించిన సహాయాలను సైతం రికార్డు చేయడం జరుగు తుందన్నారు. సిబ్బందికి రివార్డ్ లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లు ప్రధాన పాత్ర పోషిస్తూ ,సిబ్బందితో కలిసి పట్టణంలలో, గ్రామాలలో డయాల్ 100, 112లపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ డయాల్ 100 కి కాల్ చేస్తే తాము సురక్షితంగా ఉన్నట్లు అనే భావన ప్రజలలో మరింత పెంపొందించాలన్నారు. పోలీస్ శాఖ పై ప్రజలకున్న విశ్వాసాన్ని మరింత పెంచుతూ ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండాలన్నారు. డయాల్ 100 కాల్ వచ్చిన తర్వాత పోలీసులు బాధితులను చేరుకునే రెస్పాన్స్ సమయాన్ని తగ్గించాలని, తొందరగా సంఘటన స్థలాన్ని చేరుకుంటే పోలీసులపై ప్రజల్లో మరింత నమ్మకం ఏర్పడుతుందన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జూ మీటింగ్ లో పెద్దపల్లి డీసీపీ చేతన, పెద్దపల్లి డీసీపీ భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, కమీషనరేట్ పరిధిలోని ఏసీపీ, సీఐ, ఎస్ఐ లు బ్లూకోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది, ఇన్స్పెక్టర్ సిసి అర్బీ బుద్దె స్వామి, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, పీసీఆర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఆర్ఐ లు దామోదర్, మధు లు, ఎస్ఐ లు, పాల్గొన్నారు.

# ఐఏఎస్ స్మిత సబర్వాల్ బహిరంగ క్షమాపణ చెప్పాలి....

## -సమతా సైనిక దళ్, రైతు సంఘాల డిమాండ్...



రామగుండం **జూలై 27 జనం రిపోర్టర్ :**దివ్యాంగుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసినందుకు సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితాసబర్వాల్ బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ సమతా సైనిక దళ్, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ ఆధ్వర్యంలో కృష్ణ నగర్ లోని తన నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో, సమతా సైనిక దళ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దమల్ల భార్గవ్, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న లు హాజరై మాట్లాడారు. సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలకు దివ్యాంగులు అనర్హులని ఆమె ఎలా అంటారని మండిపడ్డారు. స్మితా సబర్వాల్ కామెంట్లను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగుల కోట గురించి మాట్లాడడానికి ఆమె ఎవరు ఎంతోమంది దివ్యాంగులు సివిల్స్ కి ఎంపికై సమాజానికి సేవలందిస్తున్నారు. స్మిత సబర్వాల్ కంటే ఎక్కువ పని చేస్తున్నారని తెలిపారు.ఆమె బాధ్యతారాహిత్య వ్యాఖ్యలకు దివ్యాంగుల తరపున కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, తెలంగాణ ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. స్మిత ట్వీట్లు దివ్యాంగుల పట్ల ఆమె చులకన భావాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో కీలక పదవిలో ఉన్న స్మిత చేసిన వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమా...? లేదా ప్రభుత్వ అభిప్రాయమా...? అని ఆయన ప్రశ్నించారు. వెంటనే ముక్కు నేలకు రాసి దివ్యాంగులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు చీమల ఆనంద్, చీదురు వసంతరావు, మాదరవేణి మధు, బుర్రి శివరాజ్, జుమ్మడి శాంతి కుమార్, చందనగిరి కుమార్, రాజేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# త్రాగునీరు సమస్యను పరిష్కరించండి



నందలూరు, జూలై 27 జనం రిపోర్టర్ : మండలంలోని కుందా నెల్లూరు గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని మహిళలు విలేకరుల ఎదుట ఆవేదన వెలిబుచ్చారు. కుందా నెల్లూరు గ్రామపంచాయతీని నూకినేనిపల్లి గ్రామపంచాయతీలో విలీనం చేసినప్పటి నుండి త్రాగునీటి పైపుల మరమ్మత్తుల సమస్యలు ఏర్పడి తమకు త్రాగునీరు కరువైందన్నారు. గతంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్గా పనిచేసిన గిరీష వద్దకు వెళ్లి తమ సమస్యను విన్నవించుకోగా డి ఎం ఎఫ్ గ్రాండ్ కింద 12 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సదరు పనిని దక్కించుకున్న కాంట్రాక్టర్ 7.58 వేల రూపాయలు ఖర్చు చేసి బోరు, మీటరు ఏర్పాటు చేయడంతో పాటు గ్రామంలో పైపులైను వేయడం జరిగిందన్నారు. నీరు వచ్చేందుకు విద్యుత్ శాఖ వారు ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయాలని అందుకు 2.56 వేల రూపాయలు చెల్లించాలని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులకు నివేదిక అందజేయగా, ఆర్ డబ్ల్యు ఎస్ వారు ఆ ఎస్టిమేషన్ను డి ఎం ఎఫ్ అధికారులకు పంపడం జరిగిందన్నారు. ఎందుకనో డిఎంఎఫ్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయడంలో జాప్యం చేయడం వల్ల పైపులైను పూర్తి అయ్యి నాలుగు నెలలు కావస్తున్న తమకు త్రాగునీరు అందక దాదాపు రెండు కిలోమీటర్ల నుండి పొలంలోని రైతుల మోటార్ల వద్ద నీరు తెచ్చుకుని తాగుతున్నామని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, డీఎంఎఫ్ అధికారులు తమపై దయవుంచి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని మహిళలు కోరారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వం పై తుమ్మలపల్లి రమేష్ సూచన.



కాకినాడ జిల్లా, జగ్గంపేట జూలై 27 జనం రిపోర్టర్ : జగ్గంపేట నియోజకవర్గం తంటికొండ గ్రామంలో పర్యటించిన జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ సభ్యత్వ కార్యక్రమంలో జనసేన క్రియాశీలక సభ్యత్వంపై క్రియాశీలక వాలంటీర్లకు కొన్ని సూచనలు చేయడం జరిగింది, తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమం ముగియడం జరుగుతుందని, క్రియాశీలక సభ్యత్వం చాలా అవసరమని కార్యకర్తలు అందరికి కూడా ఇది అర్థమయ్యే విధంగా చెప్పి సభ్యత్వాలు చేయించాలని కోరడం జరిగింది. ఇప్పటివరకు జగ్గంపేట నియోజకవర్గంలో వాలంటీర్లు అందరూ కలిసి పనిచేయడం జరిగిందని అలాగే మిగతా రెండు రోజులు కూడా వాలంటీర్లు కష్టపడి జిల్లాలోనే జగ్గంపేట నియోజకవర్గం అత్యధికంగా సభ్యత్వ నమోదు చేయాలని కోరడం జరిగింది. క్రియాశీల సభ్యత్వం చేయడంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైనప్పుడు జనసేన పార్టీ ఆఫీస్ లో ఏర్పాటు చేసినటువంటి టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఇబ్బందిని చెప్పాలని తక్షణం వారు కూడా తగిన చర్యలు తీసుకుంటారని చెప్పడం జరిగింది.

# కౌశిక భరత్ పుట్టిన రోజు సందర్భంగా 'కౌశిక హరన్న యువత' తరుపున గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు పాకెట్ మనీ అందజేత...



రామగుండం జూలై 27 జనం రిపోర్టర్ : అర్ ఎస్ నాయకులు, కార్మిక నేత కౌశిక హరి – లత ముద్దుల తనయుడు భరత్ రాజ్ పుట్టినరోజు సందర్భంగా, 'కౌశిక హరన్న యువత తరుపున' జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వాహకులు, గాంధీ ఆధ్వర్యంలో గాంధీనగర్ లోని మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ లో పిల్లలతో కేక్ కట్ చేపించి, పిల్లలకు 'పాకెట్ మనీని' ఇవ్వడం జరిగింది. ఈ సంధర్భంగా పిల్లలు భరత్ కు పుట్టినరోజు శభాకాంక్షలు తెలిపి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వాహకులు గాంధీ , నాయకులు పున్నం శశికుమార్, సడవెనీ రాజు, సంతోష్, సాయి, వినోద్, ప్రదానోపాధ్యాయులు రాంబాబు , ఉపాద్యాయులు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ షేక్ కరిముల్లా జయంతి



పొన్నూరు జూలై 27 జనం రిపోర్టర్ :గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, బహుముఖ ప్రజ్ఞాశాలి షేక్ కరిముల్లా 75 వ జయంతి కార్యక్రమాన్ని శనివారం పొన్నూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు ,బంధుమిత్రులు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని45 సంవత్సరాలకు పైగా జర్నలిస్టుగా విధులు నిర్వహించి అనేక ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు ఎనలేని కృషిచేసిన కరిముల్లా పొన్నూరు ప్రాంత ప్రజలకు సుపరిచితుడే.. జర్నలిస్టు గానే కాక నాటక రంగంలో తనదంటూ ప్రత్యేక శైలిని ప్రదర్శించి ప్రేక్షకుల మన్నలను పొందారు. మరోవైపు చిత్రకారుడిగా దేశ, రాష్ట్ర సందేశాత్మక చిత్రాలను గీసి పలువురి అధికారులు, నాయకుల ప్రశంసలు పొందారు. కరిముల్లా జయంతి సందర్భంగా తనయుడు 21వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ నయుం భాషా పట్టణంలోని అనాధ శరణాలయాల్లో, నిడుబ్రోలు రైల్వే స్టేషన్ లోని అనాధలకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. తండ్రి షేక్ కరీముల్లా జ్ఞాపకార్థంగా ప్రతి ఏడాది పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నయుంత భాషా తెలిపారు.

# అరకొరక్కగా నిత్యావసరాలు

## – శబరి, గోదావరి వరద బాధితులును ఆదుకునే విషయం లో ప్రభుత్వం విఫలమైంది

## – పెదమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు



వి.ఆర్.పురం,జూలై 27 జనం రిపోర్టర్ : వరద గ్రామాలలో మండల వైకాపా నాయకులు పర్యటన చినమ్మట్టపల్లి పంచాయతీ, రామవరం పంచాయతీ లలో వరద బాధితులతో మాట్లాడిన మండల నాయకులు మండల నాయకులకు వారి బాధలను గోడును చెప్పుకొని కన్నీళ్లు పెట్టుకున్న చింతరేవుపల్లి గ్రామ వరద బాధితులు, నెల నెల ఇచ్చే రేషన్ బియ్యం ఇచ్చారు తప్ప వరద బియ్యం, ఇవ్వలేదని, మా ఇళ్లలోకి 10అడుగుల లోతు వరకు నీరు వచ్చిందని గుట్టలే మాకు దిక్కని అరకొరక్కగా నిత్యావసరాలు ఇచ్చారని వారి బాధను చెప్పుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పిట్టా రామారావు, మండల వైస్ ప్రెసిడెంట్ చిక్కాల బాలు మాట్లాడుతూ వరదలు వచ్చి సుమారు 10 రోజులు కావస్తుందని వరద బాధితులకు కనీశం వరద బియ్యం ఇవ్వకపోవటం చాల బాధాకరమని గత ప్రభుత్వం వరద పట్ల చాల అప్రమత్తంగా ఉండి వరద బాధితులను అన్నివిధాలుగా ఆదు కుందని నాలుగు ఐదు రకాల కూరగాయలు వంకాయలు, బెండకాయలు, టమాటా, పచ్చిమిర్చి, దుంపలు, క్యాబేజి, ఆనపకాయ,తో పాటు పాలు బిస్కెట్ నిత్యావసర సరుకులు ఇచ్చిందని అంతే కాకుండా 2000రూపాయలు తక్షన సహాయం ఇచ్చి వరద బాధితులను ఆదుకుందని ఈ సందర్భంగా ఇప్పుడున్న ప్రభుత్వనికి గుర్తు చేసారు.వరద బాధితుల టార్పాలిన్ లు అడిగితె గత సంవత్సరం ఇచ్చాము కదా అని చెప్పటం విడ్డురంగా ఉందని ఎందుకంటే గుడారం వేసుకున్నాక గట్టిగ గాలి వాన వస్తే గుడారం చినిగి



చిలికలుగా చినిపోతుందనే విష్యాన్ని అధికారులు గమనించి థాక్సనమే వరద బాధితులందరికి గతం ఇచ్చిన వారికీ కూడా టార్పాలిన్ లు ఇవ్వాలని, వరదలు వచ్చి 10 రోజులు కావస్తుందని ఒకసారి మాత్రమే నిత్యావసరాలు ఇచ్చారని అవికూడా అరకొర ఉల్లిపాయలు ఆలుగడ్డలు పప్పు మాత్రమే ఇచ్చారని నీరు చుట్టూచేరిన గ్రామాలు అన్నిటికి నిత్యావసరాలు ఇవ్వాలని, వర్షాకాలం అందులోను వరదలు సమయం కాబట్టి వరద బాధితులు అందరికి దోమతెరలు ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించి న తక్షన సహాయాన్ని అందరికి వెంటనే అందించాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు.మరి ముఖ్యంగా పోలవరం ముంపు గ్రామాలకు పోలవరం నష్టం పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వన్ని కోరారు. ఈ కార్యక్రమం లో అరకుపార్లమెంట్ కార్యదర్శి బొడ్డు సత్యనారాయణ, మండలం నాయకులు కోటం జయరాజు, సెల్ నాయకులు చీమల కాంతారావు, మాచర్ల వెంగలరావు, మోడెమ్ నరేష్,రేవు బాలరాజు వార్డు సభ్యులు గూటలా నవీన్, గుటల ముత్యాలరావు,మిల్లు దుర్గరావు,తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలు..!!

**-ఏమి తోచినట్లు వ్యవహరిస్తున్న అధికారులు..!!**

**-చెట్లు తక్కువ పిచ్చి మొక్కలు ఎక్కువ.**

**-పాములు తేళ్ల భయము ఉన్న పిచ్చి మొక్కలను తొలగించిన అధికారులు..!!**



వికారాబాద్ జిల్లా జూలై 27 జనం రిపోర్టర్ : ప్రభుత్వ వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబుపేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు లేక కొన్ని మండలాలు ప్రయాస పడుతూ ఉంటే ఉన్న మండలంలో పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవలసిన అధికారులు నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసం. నవాబుపేట్ మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు పిచ్చి మొక్కలు మొలసిన సంబంధిత అధికారులు కళాశాల సిబ్బంది పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. ఆ గ్రామాల ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం... కొన్ని మండలాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భాలు లేకపోలేదన్నారు. నవాబుపేట్ మండల పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రహరీ గోడ లోపల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవలసిన కళాశాల సిబ్బంది మరియు స్థానిక అధికారులు ఎందుకు చొరువు చూపడం లేదో అర్థం కావడంలేదని తెలిపారు. కళాశాల ఆవరణలో విపరీతంగా మొలచిన పిచ్చి మొక్కలను ప్రతిరోజు చూస్తున్న కళాశాల సిబ్బంది స్థానిక అధికారులు ఈ పిచ్చి మొక్కలను తొలగించడంలో ఎందుకు చొరవ చూపడం లేదో తెలియడం లేదు అంటున్నారు. చెట్లు తక్కువ పిచ్చి మొక్కలు ఎక్కువ ఎటువంటి పరిసరాలు ఉంటే ప్రమాదం జరగదా...? ఇటువంటి పరిసరాలలో ఇబ్బందులు తలెత్త వరకు వేచి చూస్తారా...? పిచ్చి మొక్కలను తొలగించడంలో జాప్యం ఎందుకు జరుగుతుందో కళాశాల సిబ్బందికే తెలియాలి అంటున్నారు. ఇలాగే పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగితే అందులోకి విష సర్పాలు, తేలు ఇటువంటివి తరగతి గదిలోకి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. మెయిన్ రోడ్ నుంచి కళాశాల లోపలికి వెళ్లే వరకు రోడ్డుకు ఇరువైపులా ఈ పిచ్చి మొకలు ఉండటం ఎంతకైనా అపాయకరమైనటువంటి పరిస్థితి ఉందని విద్యార్థులు యొక్క తల్లిదండ్రులు ఆ గ్రామాల ప్రజలు తెలిపారు. సమస్య జరిగితే తప్ప పట్టించుకోరా...? కళాశాల ఆవరణలో పరిశుభ్రత ఎప్పటివరకు జరుగుతుందో వేచి చూడవలసిన అవసరం ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి కళాశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మండల కేంద్రంలోని ప్రజలు విద్యార్థులకు తల్లిదండ్రులు కోరారు.



# ఆదర్శనీయుడు మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం.

మొగల్తూరు,జూలై 27 జనం రిపోర్టర్ :క్షిపణి మేదావి, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఆదర్శనీయుడని ముత్యాలపల్లి ఉన్నతపాఠ శాల ప్రధానోపాధ్యాయుడు పి.రామరాజు తెలిపారు. శనివారం కలాం వర్ధంతిని పురస్కరించుకుని పాఠశా లలో గల కలాం విగ్రహనికి ఆయన పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశ ప్రతిష్టను ఇనుమడింపచేసి దేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేసిన వ్యక్తి కలాం అన్నారు. విద్యార్థులు కలాం చెప్పిన మార్గదర్శకాలు పాటిస్తే ప్రతీ ఒక్కరూ ఉన్నత స్థితికి చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో నాగిడి రాంబాబు, వాటాల మాధవరాజు, రాజేంద్రబాబు, బర్రి శ్రీను, దొంగ రాంప్రసాద్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కార్యదర్శిని శాలువతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



హసన్ పర్తి మండలం జూలై 27 జనం రిపోర్టర్ : హసన్ పర్తి మండలంలోని జయగిరి గ్రామానికి కొత్తగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి రవి గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రవి గౌడ్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు రామంచ ప్రభాకర్, ఉపాధ్యక్షులు కసరబోయిన సుభాష్, రేణు కుంట్ల ప్రవీణ్, తోపలసురేష్,జనగాని సంతోష్ గౌడ్,తాళ్ల పెల్లి రమేష్ గౌడ్, జనగాని రమేష్ గౌడ్, పల్లె కుమార్ గౌడ్,దండ బోయిన రవి,కొత్తకొండ వెంకటేష్ గౌడ్, రామంచ మహేష్,పిట్టల రాజ్ కుమార్,దండ బోయిన బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# పెద్దపెల్లి జిల్లాలలో ప్రవేట్ స్కూల్స్, గవర్నమెంట్ హాస్టల్స్, ప్రవేట్ కాలేజీలు తనిఖీలను ప్రభుత్వ అధికారులు నిర్వహించాలి....



రామగుండం జూలై 27 జనం రిపోర్టర్ :నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్, కమిటీ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ మహేందర్ గౌడ్. జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగుల కనకయ్య మాట్లాడుతూ.ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను. హాస్టళ్లను. డీ.ఈ.వో, ఎం.ఈ.ఓ లు తక్షణమే తనిఖీలు నిర్వహించాలనీ పెద్దపెల్లి జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవహరించని విద్యాసంస్థలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలనీ జిల్లా విద్య సంస్థల అధికారులు. ప్రభుత్వ పాఠ్యపుస్తకాలతోనే విద్యాబోధన జరిగేలా విద్యాధికారులు. ఆదేశాలు జారీ చేయాలి, జిల్లా .డి ఈ ఓ. ఎం ఈ ఓ .కృషి చేయాలి ప్రైవేటుగా పుస్తకాల విక్రియ చేస్తున్న స్కూళ్లపైన పబ్లిషర్లను నిషేధించాలి, టీచర్లు పార్టీలు సంఘాల పేరుతో ఉద్యోగవిధులకు దుమ్మా కొడుతున్న వారిని తక్షణమే గుర్తించి వారిపై చర్య తీసుకోవాలి.విద్య హక్కు చట్టం అమలుపై ప్రతి టీచర్కు డి ఈ ఓ .ఎం ఈ ఓ.లకు పాఠశాలల ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ అవగాహన కల్పించాలి,ప్రతి విద్యా సంస్థలో విద్యార్థుల సంఖ్య, టీచర్ల సంఖ్య, టీచర్ల పేర్లు, వారి విద్యా అర్హతలు, ఫీజుల వివరాలు, బస్సు డ్రైవర్ల వివరాలు, ఇతర సిబ్బంది వివరాలు నోటీస్ బోర్డ్ పై పొందుపరిచేలాగా చూడాలి, ప్రభుత్వ పాఠశాలలు మధ్యాహ్న భోజన ,మాస్టర్ డేటా మేనేజ్మెంట్ వివరాలు నోటీసు బోర్డుపై పొందుపరచాలి,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి, వర్షాకాలంలో హాస్టల్ లో దోమలు,ఈగలు లేకుండా హాస్టల్లో వర్షపునీరు. నిల్వ ఉండకుండా, హాస్టల్ లో కిటికీలు లేక వర్షపు నీరు చేరుకోవడం దాని నివారణ కోసం తక్షణ చర్య తీసుకోవాలి,భోజనాల సౌకర్యం శుభ్రతగా ఉండేలాగా జిల్లా విద్యాశాఖ యంత్రాంగం కల్పించాలి, పది సంవత్సరాల పైగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలల రికగ్నిషన్ శాశ్వతం చేయాలి, ప్రభుత్వ పాఠశాలలకే ఎక్కువగా ప్రాధాన్యత ప్రభుత్వం మొగ్గు చూపేలాగా చూడాలి, ప్రభుత్వ పాఠశాలలే కాలేజీ లే ఎక్కువగా నడిపేలాగా చూడాలి ఈ ప్రభుత్వం ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో కాలేజీల్లో చదివేలాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చెయ్యాలి,ప్రవేట్ కాలేజీల పర్మిషన్లు రద్దు చేయాలి. అధిక ఫీజులతో నడిపిస్తున్న విద్య సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే కఠిన చర్య తీసుకుని ఆ విద్యాసంస్థల పర్మిషన్ వెంటనే రద్దు చేసేలాగా చూడాలనీ నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్స్ ఆధ్వర్యంలో త్వరలో పెద్దపల్లి జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల పనితీరుపై క్షేత్రస్థాయి పరిశీలనతో జిల్లా కలెక్టర్ కి కాంగ్రెస్ ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాం అని తెలిపారు . ఈ కార్యక్రమానికి నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్స్ జిల్లా కమిటీ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా పుట్టినరోజు వేడుకలు




జూలై 27 జనం రిపోర్టర్ : మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ గుబ్బల నాగరాజు జన్మదిన వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మొగల్తూరు, నరసాపురం మండలాల కు చెందిన టీడీపీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని నాగరాజుతో జన్మదిన కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమం లో నాయకులు నరసాపురం మండల టీడీపీ అధ్యక్షుడు వాతాడి ఉమా, జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, సంకు భాస్కర్ నాయుడు, సత్తినేని సర్వేశ్వరరావు, మామిడిశెట్టి సత్యనారాయణ, కలిదిండి కుమార్ బాబు, పాలా రాంబాబు, గోపాలం, కొల్లాటి బాలకృష్ణ, బొక్కా చంటి, గుబ్బల కృ ష్ణ, చిన్న నాగరాజు, కుక్కల రవి, చెల్లుబోయిన పెద్దిరాజు, పంపన భగవాన్, పీతాని శేఖర్,కుక్కల. వాసు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు తర్పలియన్లు



వి.ఆర్.పురం, జూలై 27 జనం రిపోర్టర్ :వరద బాధితులకు తర్పలియన్లు టార్చులైట్లు ఇవ్వడం జరిగిందని తహశీల్దార్ మౌలానా ఫజిల్ అన్నారు. శనివారం మండల కేంద్రము రేఖపల్లి లోని తహశీల్దార్ కార్యాలయం, సచివాలయం ఆవరణలో ఉన్న వరద భాదితులు ఆవసాలను పరిశీలించారు, నిత్యవసర సరుకులు పంపిణీ గురించి అడిగి తెలుసుకురు అక్కడే వుండే వరద బాధిత పునరావాస కేంద్రంలో వడ్డీగూడెంకు చెందిన నూట నలపైముడు కుటుంబాల వారికి టార్పాలిన్లు, టార్చ్ లైట్ లు అందజేయుట జరిగినది అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో ఫణీంద్ర, డిప్యూటీ కలెక్టర్, రాజవొమ్మంగి తహసీల్దారు తదితరులు పాల్గొని ఉన్నారు

# అనాధలకు వృద్ధులకు వికలాంగులకు అన్నదానం



ఆమదాలవలస జూలై 27 జనం రిపోర్టర్ : సామాజిక కార్యక్రమాలతో ఆనందం కలుగుతుందని కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి చిన్నుఅన్నారు. ఆమదాలవలస పట్టణ పరిధిలో ఉన్న కొత్తకోట వారి వీధి లో నివాసం ఉంటున్న పేడాడ. అవినాష్ పుట్టినరోజు సందర్భంగా కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 45 మంది అనాధలకు వృద్ధులకు వికలాంగులకు అన్నా ప్రసాదం అంద జేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ముందు మరెన్నో విస్తృత కార్యక్రమాలు చేపట్టేటట్లు చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, బమ్మిడి.రాము,హరీష్ సాయి,రామారావు,పాల్గొన్నారు

# గ్రామ సభలో గళమెత్తిన జనసేన నాయకులు



సరుబుజ్జిలి మండలం జూలై 27 జనం రిపోర్టర్ : పరిధిలోని పురుషోత్తపురంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన జనసేన పార్టీ మండల అధ్యక్షులు పైడి మురళి మోహన్ గ్రామ అభివృద్ధి అంశాలు ప్రస్తావించారు గ్రామాల్లో ఎన్నో సంవత్సరాలుగా సమస్యలుగా ఉన్న మరియు కాలువలు, మంచి నీరు, రోడ్డు మరియు ఉపాధిహామీ తదుపరి అంశాలు పై పరిష్కారం దిశగా స్థానిక సచివాలయం సిబ్బందితో కలిసి పనిచేస్తామని తెలిపారు. రాజకీయ నాయకులు ప్రవేయం లేకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమం జరిగేలా సచివాలయ సిబ్బంది కృషిచేయాలని వారిని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పైడి నరసిహాలు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోసింగరేణి కుటుంబాల సౌకర్యార్థం కొరకు 50 బెడ్స్ తో కూడిన ప్రత్యేక వార్డ్, అత్యవసర చికిత్స గది,తార్కిక యూనిట్ ఏర్పాటు చేయాలి....

## వివిధ సమస్యల పై మెడికల్ సూపర్డెంట్ కు విన్నవించిన మద్దెల దినేష్ ఏం.ఏ. గౌస్ లు...



రామగుండం జూలై 27 జనం రిపోర్టర్ : గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ,రోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలని ,శనివారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ దయాల్ సింగ్ ని ఏఐటియుసి కాంట్రాక్ట్ అనుబంధ సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.ఏ. గౌస్, నాయకులు డి ఎచ్ పి ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్ లు కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ. సింగరేణి యాజమాన్యం మెడికల్ కళాశాల నిర్మాణం కొరకు దాదాపు 520 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని , మన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సింగరేణి కార్మికుల కుటుంబాలు, మాజీ కార్మికుల కుటుంబాలు, అలాగే మృతి చెందిన కార్మికుల కుటుంబాలు వారి పిల్లల సౌకర్యార్థం కొరకు ప్రత్యేకంగా 50 బెడ్లను,అత్యవసర చికిత్స గది,తార్కిక యూనిట్ కేంద్రాన్ని వారి కొరకు ప్రత్యేక వార్డ్ ఏర్పాటు చేసి వారికి నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో అయస్కాంత తరంగాల చిత్రిక ను ఏర్పాటు చేయాలని, అయస్కాంత తరంగాల చిత్రిక లేకుండా ఉండేసరికి పేద, మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లకు వెళ్లి ఆశ్రయిస్తే ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో త్వరితగతిన అయస్కాంత తరంగాల చిత్రిక ను ఏర్పాటు చేయాలని కోరామన్నారు.అదేవిధంగా మన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డయాగ్నొస్టిక్ సెంటర్ ను, ఫిజియోథెరపీ సెంటర్ ను కూడా ఏర్పాటు చేస్తే రోగులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. అలాగే ఆసుపత్రిలో నూతన బిల్డింగ్ ఆవరణలో ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి రోగులకు, రోగుల బంధువుల కొరకు సౌకర్యంగా ఉంటుందని, అదేవిధంగా కొత్త బిల్డింగ్ నుండి పాత బిల్డింగ్ వరకు నూతనంగా రోడ్డు ను నిర్మించాలని, వర్షాకాలం వల్ల రోగులు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఎప్పటినుండో మన ఆసుపత్రుల్లో కేవలం డయాలసిస్ బెడ్లు ఐదు మాత్రమే ఉన్నాయని రోగులకు అవి సరిపోవడంలేదని, మరొక ఐదు డయాలసిస్ బెడ్లు ఏర్పాటు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం కు , సంభందించిన అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని, తమరు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మరొక ఐదు డయాలసిస్ బెడ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులకు , సిబ్బందికి వేతనాలు పెండింగ్లో ఉంచకుండా ప్రతినెల మొదటి వారంలోనే పనిచేస్తున్న వారందరికీ వేతనాలు ఇప్పించే విధంగా ప్రభుత్వ అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించాలని అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో, మెడికల్ కళాశాలలో పని చేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులు తెలిసో తెలియకో చిన్న చిన్న తప్పులు చేస్తే వారిని తొలగించడం బాధాకరమని, వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు డ్యూటీల విషయంలో వారి సమయంలో ఒక షిఫ్ట్ నెల రోజులు కాకుండా ఒక షిఫ్ట్ వారం రోజులు మాత్రమే ఉండే విధంగా కాంట్రాక్టర్ తో చర్చించాలన్నారు. పై విషయాలన్నీటిని సుపరిండెంట్ దృష్టికి తీసుకవెళ్ళడం జరుగిందని, వారు కూడా సానుకూలంగా స్పందించి విషయాలన్నింటినీ మా పై అధికారులతో చర్చించి, ఇట్టి సమస్యలను పరిష్కరిస్తారని చెప్పడం జరిగిందన్నారు.

# వర్ధన్నపేట నియోజకవర్గం లో చెక్ డాముల నిర్మాణం చేపట్టాలి

## ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు



హసన్ పర్తి మండలం **జూలై 27 జనం రిపోర్టర్ :** హైదరాబాదులోని జల సౌధ లో భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డిని కలిసి వర్ధన్నపేట నియోజకవర్గంలోని చెక్ డాములు నిర్మించాలని అలాగే పలు అంశాలపై నేడు ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో మర్యాదపూర్వకంగా కలిసిన వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కే ఆర్ నాగరాజు ఈ సమావేశంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, ఎస్సీ సెల్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ పులి అనిల్ కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భారత మిస్సైల్ పితామహుడు అబ్దుల్ కలాం.



పొన్నూరు **జూలై 27 జనం రిపోర్టర్ :** భారతరత్న, భారతదేశ మాజీ రాష్ట్రపతి అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ 09 వర్ధంతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ శనివారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ ఎటువంటి రాజకీయ చరిత్ర లేకుండా రాష్ట్రపతి గా అన్ని రాజకీయ పార్టీలు బలపర్చిన మహోన్నత వ్యక్తి అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ అని పేర్కొన్నారు సామాన్య కుటుంబంలో పుట్టి అసమాన్యులయ్యారని కొనియాడారు. క్షిపణి శాస్త్రవేత్త భారతరత్న అందుకున్న విశిష్ట వ్యక్తి అబ్దుల్ కలామ్ అన్నారు.తమిళనాడు లోని రామేశ్వరంలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు జైను లాబ్దీన్,ఆశియమ్మ గొప్ప సైంటిస్టు గా గొప్ప ఆదర్శ శాస్త్రవేత్త గా అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ అయ్యారు. భారత ప్రభుత్వం 1981న పద్మభూషణ్, 1990న పద్మవిభూషణ్ బిరుదు ఇచ్చి సత్కరించారు. 1997న కలామ్ భారతదేశపు అత్యున్నత పౌర గౌరవం భారతరత్న అందుకున్నారన్నారు. బొంబాయి ఇనిస్టిట్యూట్ టెక్నాలజి గౌరవ డాక్టరేట్ తో సత్కరించారని, కలామ్ 2015 జూలై 27 తేదిన పరమవదించాలన్నారు. భారతదేశ 11వ రాష్ట్రపతి గా 25-07-2002న ప్రమాణ స్వీకారం చేశారు .భారత దేశ రాష్ట్రపతి గా పదవి విరమణ చేసిన తరువాత కూడా దేశ సేవ కోసం నిరంతరం పాటు పడిన అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ అనీ కందుల వేణు వర్ధన్ కొనియాడారు.

# అధికారులతో సమీక్ష సమావేశం పలు సూచనలు ఎమ్మెల్యే ఎం శిరీషా దేవి

## రాజవొమ్మంగి,అడ్డతీగల మండలాల్లో పలు సచివాలయాలు జిసిసి గోడౌన్లు తనిఖీ



రాజవొమ్మంగి,**జూలై 27 జనం రిపోర్టర్ :** అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధి అధికారులతో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి శనివారం ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈకార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉద్యోగులందరూ విధి నిర్వహణలో బాధ్యతతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు ప్రజలు వారి వ్యక్తిగత సమస్యలు కొరకు ప్రభుత్వ పథకాల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తే వారి సమస్యలు సత్వరం పరిష్కరించాలన్నారు వారికి సఖ్యతగా సమాదానాలు చెప్పాలని తెలియజేశారు తొలిత ఆమె రాజవొమ్మంగి రాగానే తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన కార్యకర్తలు మహిళలు పూలతో ఘనస్వాగతం పలికారు బాణాసంచా కాల్చారు ఈ కార్యక్రమంలో ఆమె అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలు పట్ల మాట్లాడిన తీరును మండల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు కొనియాడారు.రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని సమస్యలన్నీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని ఆమె ఉద్ఘాటించారు రంపచోడవరం నుండి రాజవొమ్మంగి వస్తూ మార్గమధ్యలో ఉన్న వేటమామిడి సచివాలయం, అడ్డతీగల ఒకటి,రెండు సచివాలయాలకు వెళ్ళి రికార్డులను పరిశీలించారు.జీ.సి.సి గోడౌన్ లను తనిఖీ చేశారు అనంతరం రాజవొమ్మంగి పంచాయతీ ఆఫీసు



సచివాలయం ఆవరణలో రాజమండ్రి వారు ఏర్పాటు చేసిన గౌతమి నేత్రాలయం వారి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ శిబిరంలో ఆమె కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో రంపచోడవరం తెలుగు యువత అధ్యక్షుడు మఠం విజయభాస్కర్,అరకు పార్లమెంటు ఉపాధ్యక్షులు దంతులూరి శివాజీరాజు,తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు,ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్,జెడ్పీటీసీ వడుగుల జ్యోతి,మాజీ సొసైటీ చైర్మన్ గణజాల తాతారావు,ముప్పన సావిత్రి,ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు,మండలంలోని వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు ,ప్రజాప్రతినిధులు,ఎన్డీఏ కూటమి పార్టీనాయకులు ,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు

# వెన్నం సత్యనారాయణ రెడ్డి కి సంతాపం తెలిపిన అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు. ఉపేంద్రం



మహబూబాబాద్ జిల్లా **జూలై 27 జనం రిపోర్టర్ :** మహబూబాబాద్ ప్రాంతంలో సీనియర్ మాజీ బాస్కెట్ బాల్ జాతీయ క్రీడాకారులు రిటైర్డ్ వ్యవసాయ అధికారి ఈదులపూసపల్లి గ్రామ వాస్తవ్యులు వెన్నం సత్యనారాయణ రెడ్డి (72) శనివారం ఉదయం 8.58 గంటలకు పరమపదించారని తెలుసుకున్న మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్రం వారి కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ వెన్నం సత్యనారాయణ రెడ్డి మహబూబాబాద్ ప్రాంతంలో ఎంతో మంది క్రీడాకారులను తయారు చేయడంలో క్రియాశీలకంగా వ్యవరించారని క్రీడాకారులకు సహాయ సహకారాలు అందించారని వారి మరణం క్రీడాలోకానికి తీరని లోటని వారి ఆత్మకు శాంతి కలగాలని ఈ సందర్భంగా కోరినారు.మీ లయన్స్ బోడ్డుపల్లి ఉపేంద్రం మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు.

# వరద పెరగనున్న నేపథ్యంలో హుటాహుటిలో గౌరీదేవిపేట పి.హెచ్.సి సామాగ్రి ,మెడిసిన్, వైద్య పరికరాలు తరలింపు .



ఎటపాక **జూలై 27 జనం రిపోర్టర్ :** మండల పరిధిలోని గౌరీదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం గోదావరి వరద చుట్టుముట్టడంతో హుటాహుటిన గేరిదేవిపేట వైద్య అధికారి డా.దేవినాగ్ సమక్షంలో పీహెచ్సీలోని సామాగ్రి,మెడిసిన్ అత్యవసరమైన వైద్య పరికరాలను సమీపంలోని ఎగువనున్న బీసీ హాస్టల్ కి తరలించారు . ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. గోదావరి వరదల నేపథ్యంలో ముందస్తు చర్యలో భాగంగా పిహెచ్సి లోని సామాగ్రి ,మెడిసిన్, వైద్య పరికరాలు తరలించమన్నారు, అత్యవసరమైన మందులతో పాటు, అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన మందులు, రక్త పరీక్షలు అందుబాటులో ఉంచామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గీర్వాణి పాఠశాలలో బోనాల పండగ ఉత్సవాలు



చొప్పదండి, **జూలై 27 జనం రిపోర్టర్ :** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాల లో ముందస్తు బోనాల పండుగను చైర్మన్ కొండ గంగయ్య, ప్రధానో పాధ్యాయురాలు అందుర్తి లత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులు దేవి అమ్మవారు, పోతురాజు వర్షాధారణలతో అందరిని అలరించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ గంగయ్య మాట్లాడుతూ. ...మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేల బోనాల పండుగ నిర్వహించబడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సిరిపురం శ్రీనివాస్,కోడూరు నాగరాజు ఉపాధ్యాయురాలు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, హైమావతి, అక్షయ సంజన,అనూష విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు పాటించాలి

## ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణ సమితి పిలుపు



ఏలేశ్వరం, **జూలై 27 జనం రిపోర్టర్ :** నేటి సమాజంలో రోజు రోజుకి పెరిగిపోతున్న పర్యావరణ మనుషుల మనుగడకు ప్రశ్నార్థకమైన పరిస్థితుల్లో ఏలేశ్వరంలోని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు సారథ్యంలో నర్సింగ్ హెూమ్ శనివారంఏలేశ్వర పర్యావరణం ప్రకృతి పరిరక్షణ సమితి ఏర్పాటు చేశారు.ఈ సమితి ద్వారా ఏలేశ్వరం నగర పంచాయతీలో ప్రకృతి పర్యావరణాన్ని కాపాడాలని దృఢ సంకల్పంతో ఏకగ్రీవంగా తీర్మానించింది.నగర పంచాయతీలో పారిశుద్ధ్య లోపం పర్యావరణానికి అవసరమైన చెట్లను విరివిగా నరికి వేయడంతో అనేక రకాల కాలుష్యంతో పట్టణం నిండి పోయిందని ఈ సమితి ఆందోళన వ్యక్తం చేసింది. ప్రకృతి పర్యావరణ కాలుష్య నివారణకు తీసుకోవలసిన చర్యలపై సమితి చర్చలు జరిపింది. కాలుష్య కోరల నుండి రక్షించేందుకు ప్లాస్టిక్ వాడకాన్ని గ్రామీణ తగ్గించేందుకు ప్రభుత్వ అధికారులు నగర పంచాయతీ అధికారులు యువకులు యువతులు నడుం బిగించి ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణన్ని తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సమితి పట్టణవాసులకు పిలుపునిచ్చింది.ఏలేశ్వరం నగరానికి సమీపంలో ఉన్న ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టును సుందరీకరణ చేసే బాధ్యతతో పాటు పట్టణంలో ఉన్న వివిధ పాఠశాలల్లో ఆపాఠశాల యాజమాన్యాలతో పాటు విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుత సీజన్ వర్షాకాలం అయినందున మొక్కలు నాటి తద్వారా వచ్చే స్వచ్ఛమైన ఆక్సిజన్ ను సహజ సిద్ధమైన గాలిని పీల్చుకుంటూ ప్రజలుమంచిఆరోగ్యవంతులుగా జీవించాలనే సదుద్దేశంతో ఈ సమితిని ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ విజయబాబు ఈసందర్భంగాపేర్కొన్నారుశనివారం నిర్వహించిన రెండవ సమావేశంలో ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి అనే నామకరణం అడక్ కమిటీని ఏర్పాటు చేశారు. శనివారం ఏర్పాటు చేసిన ఈ నూతన కమిటీకి అధ్యక్షులుగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సఖిరెడ్డి విజయ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకొనుగా ఉపాధ్యక్షులుగా లైన్ అనసూరి నాగేశ్వరరావు,కార్యదర్శిగా గోళ్ళ నాగేశ్వరరావు ఉప కార్యదర్శిగా తిరగటి వీర వెంకట సత్యనారాయణ, కోశాధికారిగా కోట శ్రీనివాస చక్రవర్తి,ఉప కార్యదర్శిగా రౌతు సహదేవుడులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే అడ్వైజరీ కమిటీ సభ్యులుగా వేల్పుల సూరిబాబు,కొత్తవలస వీర వెంకట అనంతశేషగిరిరావు పట్నాయక్,డివివి సత్యనారాయణ,జ్యోతుల నాగ సత్య శ్రీనివాస్,కరోతి సత్యనారాయణ,అలమండ మధుసూదన్రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పబ్లిక్ రిలేషన్ సభ్యులుగా శిడగం మాధవరావు,రాజా ఊర నాని,గొల్లంపూడి గణేష్ సహకార సభ్యులుగా సమితి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో లైన్ ఆదిమూలం కనక విజయ్ లైన్ పోరా రాజబాబు,సఖి రెడ్డి ప్రభ,జర్నలిస్టు గంగా ప్రసాద్,దాసరి కృష్ణ,యస్. మల్లికార్జున రావు,శివాజీ కోరాడ,నారాయణరావు జోగా నిచ్చానందం తదితరులు పాల్గొన్నారు.లైన్స్ క్లబ్ ఆఫ్ ఏలేశ్వరం బనానా ల్యాండ్ అధ్యక్షుడు డాక్టర్ అనుసూరి నాగేశ్వరరావు వితరణగా తీసుకువచ్చిన మొక్కలను ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి కార్యవర్గ సభ్యులకు సమితి అధ్యక్షుడు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు.

# పొంగుటూరు హైస్కూల్లో కూటమి ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్లు పంపిణీ



కొయ్యలగూడెం **జూలై 27 జనం రిపోర్టర్ :**ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం పొంగుటూరులో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటడం జరిగింది అలాగే యూనిఫామ్ బ్యాగులో పంపిణీ చేయడం జరిగింది మండల అధ్యక్షులు తోట రవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు తోట రవి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరికి ఒక లక్ష్యం అనేది ఉండాలని మీ లక్ష్యాన్ని చేరుకోవడానికి కష్టపడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి సుబ్బారావు తమ వంతుగా విద్యార్థినికి ?1000 బహుమానంగా ఇవ్వడం జరిగింది పొంగుటూరు కన్నాయిగూడెం జనసేన పార్టీ గ్రామ కమిటీ ప్రెసిడెంట్ గేలం సూర్య భాస్కర్ మండల ప్రధాన కార్యదర్శులు ప్రగడ రమేష్ వామిశెట్టి మధు మద్దుకూరి కృష్ణ కాసగాని గోఖలే



ప్రగడ సురేష్ ప్రగడ లక్ష్మణ్ దొర పసుపులేటి రామారావు పసుపులేటి రాజు అడపా సుబ్బారావు మద్దాల శ్రీను చిట్లా సాయి వాసిరెడ్డి సుబ్బారావు దాసరి నాగరాజు ఆడమిల్లి వీరస్వామి తంకట శీను చెప్పులు సత్తిరాజు దిర్సిపాం కిషోర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

## చొప్పదండి ఎస్ఐ జి.అనూష




చొప్పదండి,**జూలై 27 జనం రిపోర్టర్ :**చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్వాగత కార్యక్రమాన్ని కళాశాల యజమాన్యం ఆధ్వర్యం లో నిర్వహించారు.కార్యక్రమానికీ ముఖ్యఅతిథిగా హాజరైన చొప్పదండి ఎస్సై .జి అనూష హాజరయ్యారు.ఎస్ ఐ అనూష మాట్లాడుతూ....విద్యార్థులు చిన్నతనం నుండి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి భవిష్యత్తులో మంచి లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, పట్టుదలతో కష్టపడి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కరస్పాండెంట్ అమ్మిరి శెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య మంచి విజయాలు సాధించడానికి కృషి చేస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం మెమోంటోలు ఇవ్వడం జరిగింది.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ డైరెక్టర్లు పంతగాని అనిల్ కుమార్,వెంగల హరిప్రసాద్ మరియు ఉపాధ్యాయ బృందం స్వప్న,జగన్ ,ఆంజనేయులు ,రాజేశం, సతీష్ ,అనూష, మౌనిక, రేఖ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# "రిషి కాన్వెంట్" స్కూల్లో ఘనంగా బోనాల పండగ సంబరాలు



కరీంనగర్,**జూలై 27 జనం రిపోర్టర్ :** కరీంనగర్ పట్టణ కేంద్రం పాత బజార్లో "రిషి కాన్వెంట్ పాఠశాలలో" శనివారం ఘనంగా ఆషాడ మాస బోనాల సంబరాలు కామారపు చిన్నప్ప కరస్పాండెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విధ్యార్థిని విద్యార్థులు మరియు పాఠశాల శ్రేయోభిలాషులు,పోషకులు సైతం స్వయంగా బోనాలు ఎత్తుకుని పులివేశాలు,పోతురాజుల వేషాలు ధరించి డప్పు సప్పుల్ల కొలహాలంతో సందడి చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించిన వైనం అంబరాన్నంటింది. ఈ సంధర్భంగా విధ్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు మంత్ర ముగ్దులను చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు "కామారపు చెన్నప్ప," విద్యార్థినిలతోపాటు. స్వయంగా తాను బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు...బోనాల పండుగను ఉద్దేశించి మాట్లాడుతూ విధ్యార్థిని విద్యార్థులు స్వయంగా బోనాలు ఎత్తుకుని,అమ్మవారికి బోనాలు సమర్పించి,విధానం పట్ల కామారపు చెన్నప్ప, కరస్పాండెంట్ సంతోషం వ్యక్తం చేశారు. అలాగే విధ్యార్థిని విధ్యార్థులు మన సంస్కృతిని నేర్చుకుని ముందుకు తీసుకువెళ్ళే విధానం పట్ల ఆనందం వెల్లుబుచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు,ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం




ఏలేశ్వరం,**జూలై 27 జనం రిపోర్టర్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్ష సప్తాహ్ ఆరో రోజు కృత్యంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపా ధ్యాయురాలు ఎన్.లక్ష్మీ తులసి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా స్వచ్ఛమైన గాలి, వాహనాల ద్వారా వచ్చే వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చని ఆమె అన్నారు. అంతేకాకుండా పాఠశాల విద్యార్థులకు మొక్కలు నాటడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పుతోందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెన్నా శ్రీనివాసరావు,ఎ. సూరన్న దొర,ఏవీ చారీ,జే. ఏసుబాబు ఒకేషనల్ ట్రైనర్స్ డి.శివాజీ,బి.మహేష్, తదితరు ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు కోటీశ్వర్లు కావాలి

## -మహిళా శక్తిని సద్వినియోగం చేసుకోవాలి

## -మార్కెట్ ను స్టడీ చేయండి

## -డిమాండ్ ఉన్న ఉత్పత్తులను తయారు చేయండి

## -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





కరీంనగర్ బ్యూరో, **జూలై 27 జనం రిపోర్టర్ :** స్వశక్తి మహిళలను మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ప్రభుత్వము కోటీశ్వర్లను చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.శనివారం కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలోని నవ భారతి మండల సమైక్య కార్యాలయంలో మహిళా శక్తి కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు మంచి వ్యాపార రంగాన్ని నేర్చుకొని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. మార్కెట్లో ఏది డిమాండ్ ఉందో ఆ ఉత్పత్తులపై సమగ్రంగా స్టడీ నిర్వహించాలని పేర్కొన్నారు. ఆ మేరకు వాటి ఉత్పత్తులను తయారు చేసి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు. మహిళా శక్తి కార్యక్రమాన్ని మహిళలంతా ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం తో మహిళా వ్యాపారవేత్తలుగా మారెందుకు చక్కని అవకాశమని, దాన్ని నిరూపించుకోవాలని సూచించారు. కోటి మంది ని కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అందుకోసమే ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. మైక్రో ఎంటర్ప్రైజెస్ కింద ఏదైనా వ్యాపారం చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. కష్టపడి నిజాయితీగా పని చేయండి.. మీకు మంచి గుర్తింపు వస్తుందని ప్రభుత్వం తరపున సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వారు చేస్తున్న సమయం ఉపాధి పనులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తితో మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, డి ఆర్ డి ఓ శ్రీధర్, అదనపు డి ఆర్ డి ఓ సునీత, మున్సిపల్ కమిషనర్ నాగరాజు తహసిల్దార్ నరేందర్,డిపిఎంలు ప్రవీను, రమణా రవీందర్, ఏపీఎం నర్మదా, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మరోవరం ప్రకటించిన నరేంద్రమోడీ



నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా రహదారుల విస్తరణకు, కొత్త రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి అనుసంధానం పెరిగితే అభివృద్ధి సహజంగానే జరుగుతుందనేది మోడీ ఆలోచన. అందుకనుగుణంగా నితిన్ గడ్కరీకే ఈసారి కూడా రహదారుల శాఖను కట్టబెట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న మిషన్ - 2047లో భాగంగా తెలంగాణ-ఆంధ్రప్రదేశ్-కర్ణాటక రాష్ట్రాలను అనుసంధానం చేస్తూ కొత్తగా హైస్పీడ్ రహదారిని నిర్మించాలని నిర్ణయించారు.

హైస్పీడ్, గ్రీన్ ఫీల్డ్ కారిడార్ గా

ప్రస్తుతం హైదరాబాద్ నుంచి బెంగళూరు మధ్య నాలుగు వరుసల రహదారి ఉంది. దీన్ని ఆరు వరుసలకు అభివృద్ధి చేస్తే ఎలా ఉంటుంది అనే విషయంపై సర్వే నిర్వహించగా హైస్పీడ్ కు తగినట్లుగా దాన్ని విస్తరించడం సాధ్యం కాదని తేలింది. దీంతో 508 కిలోమీటర్ల మేర హైస్పీడ్, గ్రీన్ ఫీల్డ్ కారిడార్ ను రూపొందించాలని కేంద్ర ఉపరితల రవాణాశాఖ నిర్ణయం తీసుకొని తన మాస్టర్ ప్లాన్ లో ప్రతిపాదించింది. ప్రస్తుతం ఈ రెండు నగరాల మధ్య 556 కిలోమీటర్ల మేర రహదారి అందుబాటులో ఉంది. ఏపీలో 260 కిలోమీటర్లు, తెలంగాణలో 190 కిలోమీటర్లు, కర్ణాటకలో 106 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది.

హైదరాబాద్ నుంచి నాగ్ పూర్ మధ్య రాకపోకలు పెంచాలని

హైదరాబాద్-నాగ్పూర్-బెంగళూరు మధ్య రాకపోకలు మరింతగా పెంచాలని కేంద్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రిందటే నిర్ణయించింది. బెంగళూరు నుంచి నాగ్ పూర్ వరకు నిర్మించబోతున్న జాతీయ రహదారికి సంబంధించి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు మధ్య కూడా హైస్పీడ్ కారిడార్ నిర్మిస్తే హైదరాబాద్ నుంచి నాగ్ పూర్ కు రాకపోకలు పెరుగుతాయనేది కేంద్రం ఆలోచన. కొత్తగా నిర్మించబోయే హైస్పీడ్ కారిడార్ ను ఆరు వరుసలుగా నిర్మిస్తారు. డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ ఆమోదం పొందిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయి. హైదరాబాద్ నుంచి బెంగళూరు మధ్య కొత్తగా నిర్మించబోయే రహదారిపై 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా వీలుంది. ఈ హైస్పీడ్ కారిడార్ ను తొలుత నాలుగు వరుసలుగా నిర్మించి తర్వాత ఆరు వరుసలుగా అభివృద్ధి చేస్తారా? లేదంటే నిర్మించడమే ఆరు వరుసలగా నిర్మిస్తారా? అనే విషయంపై త్వరలోనే స్పష్టత రానుంది.

# సైన్యం కస్టడీకి ఇమ్రాన్ ఖాన్ దంపతులు?



పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ దంపతులను సైన్యం కస్టడీకి అప్పగించే అవకాశాలు ఉన్నట్టు వార్తా కథనాలు వస్తున్నాయి. దీంతో మిలిటరీ కస్టడీని ఆపాలంటూ ఆయన కోర్టును ఆశ్రయించారు. పాకిస్థాన్ క్రికెట్ లెజండ్‌గా గుర్తింపు పొందిన ఇమ్రాన్.. పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీని స్థాపించి రాజకీయాల్లోకి వచ్చారు. ఆ తర్వాత ఆయన దేశ ప్రధానిగా కూడా పనిచేశారు. అయితే, గత యేడాది మే నెల 9వ తేదీన జరిగిన ఆ దేశ సార్వత్రిక ఎన్నికల్లో దేశంలో అల్లర్లకు కుట్రపన్నారంటూ ఆయనతో పాటు ఆయన భార్య బుష్రా బీబీపై నిందలు మోపి అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఇపుడు వీరిద్దరినీ సైనిక కస్టడీకి ఇచ్చే అవకాశాలు ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ప్రయత్నాలను ఆపాలని వారు కోర్టును ఆశ్రయించనున్నారు. ఓ కేసు విచారణ నిమిత్తం గురువారం జైలు నుంచి కోర్టుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఆరోపణలు చేశారు. 'మమ్మల్ని మిలిటరీ జైలుకు పంపించేందుకు వారు కుట్రలు చేస్తున్నారు. ఇప్పటికే అక్కడ మా పార్టీకి చెందిన కార్యకర్తలను నిర్బంధించి చిత్రహింసలకు గురిచేస్తున్నారు. నాపైనా అలాంటి చర్యలకే పాల్పడాలని చూస్తున్నారు' అని ఆరోపించారు. తనను సైన్యం కస్టడీకి అప్పగించకుండా అడ్డుకోవాలని కోరుతూ లాహోర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తనపై తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. మే 9 నాటి అల్లర్లకు సంబంధించిన వ్యవహారంలో సీసీటీవీ ఫుటేజ్‌లు మిస్ అయ్యాయని, వాటిని దొంగలించిన వారే అసలు నేరస్థులని అన్నారు. ఇలాంటి కేసుల్లోని నిందితులను పౌర న్యాయస్థానాల పరిధిలోనే ఉంచాలని విజ్ఞప్తి చేశారు. గతేడాది అల్ ఖాదిర్ ట్రస్టు కేసులో ఇమ్రాన్ ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేయగానే.. ఆయన పార్టీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా నిరసనలకు దిగారు. మే 9న వివిధ ప్రభుత్వ కార్యాలయాలపై దాడులకు దిగారు. భవనాలను ధ్వంసం చేశారు. రావల్పిండిలోని ఆర్మీ బేస్ క్యాంప్, జనరల్ హెడ్‌క్వార్టర్స్‌పైనా దాడి చేశారు. ఈ హింసాత్మక ఘటనల నేపథ్యంలో ఇమ్రాన్ సహా 100 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## పెరుగుతున్న ప్రాణాంతక కార్బన్ డయాక్సైడ్ వాయువు..



నాసా ప్రపంచ పటాన్ని రూపొం దించింది. ఇందులో ప్రాణాం తకమైన కార్బన్ డయాక్సైడ్ మేఘాలు ప్రపంచ వ్యాప్తంగా కదులుతున్నట్లు కనిపిస్తుంది. ఆ మ్యాప్‌లో జూమ్ చేస్తే.. మీ నగరం పై కార్బన్ డయాక్సైడ్ మేఘాల ప్రభావాన్ని కూడా చూడొచ్చు. జూమ్ చేసిన తర్వాత పవర్ ప్లాంట్ నుంచి 2 బయటకు రావడాన్ని వీడియోలో చూడవచ్చు. ఈ ప్రాణాంతక వాయువు మేఘాలు భూమి యొక్క మొత్తం వాతావరణాన్ని కప్పివేస్తున్నాయి. అవి ఒక ఖండం నుంచి మరో ఖండానికి సముద్రం మీదుగా ప్రయాణిస్తూనే ఉంటాయి. అయితే ప్రపంచంలో ఇంత 2 ఎక్కడి నుంచి వస్తోంది? అనే ప్రశ్న తలెత్తుతోంది. నాసా గొడ్డార్డ్ స్పేస్ ఫ్లైట్ సెంటర్‌కు చెందిన వాతావరణ శాస్త్రవేత్త లెస్లీ ఓట్ మాట్లాడుతూ.. కార్లు మరియు ట్రక్కులు ఉద్గారాలకు కారణంగా ఈ ప్రాణాంతక వాయువు ఉత్పత్తి అవుతోందన్నారు. చైనా, అమెరికా మరియు దక్షిణాసియా అడవుల్లో కార్చిచ్చు కూడా దీనికి కారణం.

"దిశ సాలియన్‌పై ఆదిత్య ఠాక్రే అత్యాచారం చేశాడని చెప్పాలి".. మహా రాజకీయాల్లో ప్రకంపనలు..

ఆఫ్రికా మరియు దక్షిణ అమెరికాలో చాలా కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు అటవీ మంటల కారణంగా వెలువడుతున్నాయి. నియంత్రిత వ్యవసాయ పద్ధతులు మరియు అటవీ నిర్మూలన చోటుచేసుకుంటోంది. అంతే కాకుండా ఇక్కడ చమురు, బొగ్గు మండడం వల్ల కూడా కార్బన్ డై ఆక్సైడ్ విడుదలవుతోంది. నాసా ఈ మ్యాప్‌ను రూపొందించడానికి దాని సైంటిఫిక్ విజువలైజేషన్ స్టూడియోను ఉపయోగించింది. అంటే ఇది అధిక రిజల్యూషన్ మోడల్. ఇందుకోసం శాస్త్రవేత్తలు గొడ్డార్డ్ ఎర్త్ అబ్జర్వింగ్ సిస్టమ్ (జియోస్) నుంచి డేటా సహాయం తీసుకున్నారు. ఇంత కార్బన్ డై ఆక్సైడ్ విడుదలైతే భూమి వాతావరణం మారిపోతుందనేది ప్రశ్న. ప్రమాదకరమైన వాతావరణం ప్రమాదకరంగా మారుతుంది.

పెరుగుతున్న కూరగాయల ధరలు.. స్పందించిన కేంద్ర ప్రభుత్వం

సీవో 02 కారణంగా.. ప్రతి సంవత్సరం వేడి పెరుగుతోంది. గత ఏడాది ప్రపంచంలోనే అత్యంత వేడి సంవత్సరంగా నాసా పేర్కొంది. అయితే ఇప్పుడు ఈ ఏడాది కూడా హాట్ హాట్ గా మారింది. మే 2024లో, వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్ పరిమాణం కొన్ని చోట్ల మిలియన్‌కు 427 భాగాలుగా నమోదైంది. 1750 సంవత్సరంలో ఇది మిలియన్‌కు 278 భాగాలు. దీని వల్ల గత 50 ఏళ్లలో వాతావరణం ఎక్కువగా ప్రభావితమైంది. ఈ వాయువు కొంత పరిమాణంలో అవసరం.. కానీ భూమి యొక్క వాతావరణంలో దాని పరిమాణం నిరంతరం పెరుగుతోంది. గత 50 ఏళ్లలో భారీగా పెరిగింది.

## పెరుగుతున్న కూరగాయల ధరలు..



గత కొన్ని రోజులుగా దేశంలో కూరగాయల ధరలు ఆకాశాన్న ంటుతున్నాయి. బంగాళదుంపలు, ఉల్లిపాయలు, టమోటాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. టమోటా, ఉల్లి, బంగాళదుంప వంటి నిత్యావసర కూరగాయల రిటైల్ ధరలు.. 15 శాతం నుంచి 58 శాతానికి పెరిగాయి. అందుకు కారణం వర్షం ప్రభావంతో పాటు.. ఇతర కారణాలు కూడా ఉన్నాయి. అయితే ఈ పరిస్థితి తాత్కాలికమేనని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. రానున్న రోజుల్లో ధరలు అదుపులోకి రానున్నాయని తెలిపింది. అయితే కూరగాయల ధరలు ఎందుకు వేగంగా పెరుగుతున్నాయి? దీని వెనుక ప్రభుత్వం ఏం చెప్పిందో తెలుసుకుందాం. ఉద్యోగాల జాతర.. ఏకంగా 71,321 కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు.. ఇటీవల పార్లమెంట్‌లో సమర్పించిన ఆర్థిక సర్వేలో కూరగాయల ధరలు పెరగడానికి గల కారణాలను కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ప్రతికూల వాతావరణం, పంట నష్టాలు గత రెండేళ్లలో వ్యవసాయ ఉత్పత్తిని ప్రభావితం చేశాయని ప్రభుత్వం నివేదించింది. ఈ కారణంగా.. ఆహార ధరలు వేగంగా పెరుగుతున్నాయని పేర్కొంది. కేవలం కూరగాయల ధరలే కాకుండా.. పప్పుధాన్యాల ఉత్పత్తిని కూడా ప్రభావితం చేశాయని తెలిపింది. 2023-2024లో దేశంలో చాలా ప్రతికూల వాతావరణ సంఘటనలు జరుగుతాయని నివేదికలో చెప్పారు. దీంతో పంటలకు చాలా నష్టం వాటిల్లింది. అంతే కాకుండా.. దేశంలోని వివిధ ప్రాంతాల్లో రిజర్వాయర్ స్థాయిలు క్షీణించడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి, ఆహార ధరలను ప్రతికూలంగా ప్రభావితం చేసింది. అందువల్ల.. వినియోగదారుల ఆహార ధరల సూచీ ఆధారంగా ఆహార ద్రవ్యోల్బణం 22లో 3.8 శాతం నుండి 23లో 6.6 శాతానికి.. 24లో 7.5 శాతానికి పెరిగింది. సెంటర్లకు పరుగుపెడుతున్న భారతీయులు.. పడిపోతున్న సంతానోత్పత్తి రేటు.. కారణాలేంటి..? వాతావరణ మార్పుల కారణంగా ఆహార పదార్థాల ధరలు పెరుగుతున్నాయని ఆర్థిక సర్వేలో తేలింది. అంతే కాకుండా.. ఆయా ప్రాంతాల వారీగా పంటలకు వచ్చే వ్యాధుల కారణంగా కూరగాయల సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో.. మార్కెట్లోకి దిగుబడి తగ్గి ధరలు పెరుగుతున్నాయి. ఈ కారణంగా టమాట ధరలు పెరిగాయి. గత రెండేళ్ళలో ప్రతికూల వాతావరణం.. తక్కువ ఉత్పత్తి కారణంగా ఉల్లి ధరలు, కందిపప్పు ధరలు పెరిగాయి. అయితే రబీ సీజన్‌లో నెమ్మదిగా విత్తడం, దక్షిణాది రాష్ట్రాల్లో వాతావరణ అవాంతరాల కారణంగా పలు ఉత్పత్తులు దెబ్బతిన్నాయి.

## నీట్ యూజీ రివైజ్డ్ ఫలితాలు విడుదల




నీట్‌పై సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ.. నీట్ యూజీ 2024 రివైజ్డ్ ఫలితాలను మళ్లీ విడుదల చేసింది. ఫిజిక్స్‌లో అస్పష్టమైన ప్రశ్న తలెత్తింది. దీంతో సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలతో ఫలితాలను సవరించి గురువారం మరోసారి విడుదల చేశారు. ఇదిలా ఉంటే జూన్ 4న విడుదల చేసిన ఫలితాల్లో 67 మంది విద్యార్థులు టాప్ ర్యాంకు పొందారు. అయితే తాజా ఫలితాలతో విద్యార్థుల స్కోర్‌లో ప్రభావితం అయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

ఉద్యోగాల జాతర.. ఏకంగా 71,321 కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు..

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం దేశాన్ని కుదిపేసింది. అన్ని రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సుప్రీంకోర్టులో పిటిషన్లు కూడా దాఖలయ్యాయి. విచారించిన న్యాయస్థానం.. పరీక్ష రద్దుకు అంగీకరించలేదు. దీంతో సవరించిన ఫలితాలతో గురువారం మరోసారి విడుదల చేశారు. ఇదిలా ఉంటే బుధవారం పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ.. నీట్ రద్దు చేయాలని తీర్మానం చేసింది.

# తెలంగాణ అభివృద్ధికి బడ్జెట్‌లో ఏమిచ్చారు?



కేంద్ర బడ్జెట్ తర్వాత తెలంగాణకు నిధుల కేటాయింపు వ్యవహారంపై చర్చ నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, పోలవరం సహా వివిధ ప్రాజెక్టులకు నిధులు ఇస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు నిధుల కేటాయింపుపై మాట్లాడుతూ నిర్మలా సీతారామన్.. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని ప్రస్తావించారు. అదే చట్టం కింద ఏర్పాటైన తెలంగాణకు మాత్రం నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ మండిపడుతున్నాయి. కేంద్ర బడ్జెట్ తర్వాత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. "తెలంగాణ అనే పేరు పలకడానికి కూడా కేంద్రం ఇష్టపడటం లేదు" అని వ్యాఖ్యానించారు. "కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదిత బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయించాల్సిన నిధుల్లో వివక్ష చూపడాన్ని ఖండిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల సుస్థిర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి. కానీ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను అమలు చేయటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. పార్లమెంటులో చేసిన విభజన చట్టంలో పొందుపరిచిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవటం తెలంగాణ ప్రగతిపై తీవ్రమైన ప్రభావం చూపింది.ప్రస్తుతం కొనసాగుతున్న బడ్జెట్ చర్చల్లోనే కేంద్ర బడ్జెట్‌కు సవరణలు చేసి తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ఈ సభ తీర్మానం చేస్తోంది" అని తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సభలో ప్రవేశపెట్టారు.

బీబీసీ న్యూస్ తెలుగు వాట్సాప్ చానల్‌లో చేరడానికి ఇక్కడ క్లిక్ చేయండి

జులై 4న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రధాని మోదీని కలిసి 12 అంశాలపై వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ అడిగిందేమిటి? జులై 4న ప్రధాని నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలిశారు. ఆ సందర్భంగా 12 అంశాలపై ప్రధానికి వినతిపత్రం అందించారు. అందులో నిధులు అవసరమైన ప్రాజెక్టులకు కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు, అవసరమైతే అనుమతులు మంజూరు చేయాలని కోరారు.

తెలంగాణ అడిగినవి ఇవీ..

తెలంగాణకు తక్షణం ఐఐఎంను మంజూరు చేయాలి.

2010లో హైదరాబాద్‌కు మంజూరు చేసిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (ఐటీఐఆర్) ప్రాజెక్టును పునరుద్ధరించాలి. రాష్ట్ర పునర్విభజన చట్టంలో ప్రస్తావించిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పాలి. సెమీకండక్టర్ మిషన్‌లో తెలంగాణకు చోటు కల్పించాలి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వచ్చే ఐదేళ్లలో 25 లక్షల ఇళ్లను తెలంగాణకు మంజూరుచేయాలి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి కింద తెలంగాణకు ఇవ్వాల్సిన రూ.1,800 కోట్లు విడుదల చేయాలి. హైదరాబాద్-కరీంనగర్, హైదరాబాద్-నాగ్‌పూర్ మార్గాల్లో ఎలివేటెడ్ కారిడార్‌లతో పాటు నగరంలో రోడ్ల విస్తరణకు అవసరమైన 2,450 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలి. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న మేరకు బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలి. భారత్‌మాల పథకం కింద సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణకు రాష్ట్ర వాటాగా అవసరమైన 50 శాతం నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలి. అలాగే చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు ఉన్న ఆర్ఆర్ఆర్‌కు ఆమోదం ఇవ్వాలి. 13 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలి. కొత్త జిల్లాలకు నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలి. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, తెలంగాణ సైబర్ బ్యూరో ఆధునికీకరణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలి. డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణతో పాటు, వాటిని అరికట్టడానికి కావాల్సిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల కొనుగోలు కోసం నిధులు మంజూరు చేయాలి. కేంద్రం వేలం వేస్తున్న బొగ్గు గనుల జాబితాలో ఉన్న శ్రావణపల్లి బొగ్గు బ్లాకును ఆ జాబితా నుంచి తొలగించి సింగరేణికి నేరుగా కేటాయించాలి. గోదావరి లోయ ప్రాంతంలో బొగ్గు నిల్వల క్షేత్రంగా సింగరేణి గుర్తించిన ప్రాంతంలోని కోయగూడెం బ్లాక్ 3, సత్తుపల్లి బ్లాక్ 3 గనులను కూడా సింగరేణికి కేటాయించాలి. రాష్ట్రానికి అదనంగా మరో 29 ఐపీఎస్ పోస్టులు కేటాయించాలి. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి సహకరించాలి. వీటితోపాటు గత డిసెంబర్, ఈ ఏడాది మార్చిలో రేవంత్ రెడ్డి ప్రధానిని కలిసిన సందర్భంలో మెట్రో రెండో దశకు నిధులు ఇవ్వాలని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు ఇవ్వాలని కోరారు. గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించాలని అడిగారు. బడ్జెట్‌కు ఒక రోజు ముందు దిల్లీలో కేంద్ర మంత్రులను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. మూసీ ప్రక్షాళన ప్రాజెక్టుకు రూ. 4 వేల కోట్లు ఇవ్వాలని కోరారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద వరంగల్, కరీంనగర్‌లను ఎంపిక చేయాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కోరారు. వీటిల్లో ఏ ఒక్కటీ కేంద్ర బడ్జెట్‌లో ప్రస్తావనకు రాలేదు.

బడ్జెట్‌లో తెలంగాణకు ఏం ఇచ్చారు?

తెలంగాణ ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం చూస్తే 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.6,577 కోట్లను కేంద్రం వివిధ పథకాల ద్వారా తెలంగాణకు ఇచ్చింది. అయితే వాస్తవానికి రూ.14వేల కోట్లు కేంద్రం నుంచి రావాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. ఆ మేరకు కేంద్రం నుంచి రావాల్సిన మిగిలిన నిధులకు కోత పడిందని తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం ప్రకారం తెలుస్తోంది. ప్రస్తుత బడ్జెట్‌లో ఐఐటీ హైదరాబాద్‌కు రూ.122 కోట్లు, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్డీపీఆర్) కు రూ.10.84 కోట్లు, సింగరేణికి రూ.1600 కోట్లు, అటామిక్ మినరల్స్ రీసెర్చ్ డైరెక్టరేట్‌కు రూ.352 కోట్లు ఇస్తున్నట్లు చెప్పారు. ఇవి కాకుండా కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రూ.14,300 కోట్లు, పన్నుల వాటా కింద రూ. 26 వేల కోట్లు వస్తాయని అంచనా వేస్తున్నట్లు ఆర్థిక శాఖలోని ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

దీనిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ మాట్లాడారు.

"తెలంగాణకు మొండి చేయి చూపారంటూ బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు అనడం అర్థరహితం. తెలంగాణ సహా వెనుకబడిన 150 జిల్లాల అభివృద్ధికి కేంద్రం నిధులు ఇవ్వబోతోంది. శాఖల వారీగా చెప్పే బడ్జెట్‌లో దీనిపై స్పష్టత వస్తుంది. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో చెప్పారు. అది సాధ్యం కాదని నిపుణుల కమిటీ తేల్చిన మాట వాస్తవం కాదా? కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను సమర్పించలేదు. హైదరాబాద్ - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో 210 కిలోమీటర్లు తెలంగాణలో ఉంది" అని చెప్పారు.

'అన్ని రాష్ట్రాల పేర్లూ చెప్పలేరు'

తెలంగాణకు నిధుల కేటాయింపుపై ఉన్న వివాదంపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ చిట్టెడి కృష్ణారెడ్డి బీబీసీతో మాట్లాడారు. "బడ్జెట్‌లో తెలంగాణ పేరును ప్రత్యేకంగా తీసుకోకపోయినా, విడిగా ప్రాజెక్టులకు కేంద్రం నిధులు ఇస్తోంది. రీజనల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్)కు నిధులిస్తోంది. గిరిజన యూనివర్సిటీకి భూసేకరణ, టెక్నికల్ ప్రక్రియ ముందుకు సాగలేదు. బడ్జెట్‌లో అన్ని రాష్ట్రాల పేర్లూ చెబుతూ నిధులివ్వడం అన్నిసార్లూ సాధ్యం కాకపోవచ్చు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో స్కిల్ డెవలప్‌మెంట్, వ్యవసాయం వంటి రంగాలకు రూ.2 లక్షల కోట్లు కేటాయించింది. ఆ నిధులలో కచ్చితంగా తెలంగాణకు వాటా ఉంటుంది. అయితే, ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రస్తావన తీసుకువచ్చినందున తెలంగాణకు అవసరమైన సహకారం అందిస్తున్నామని చెప్పి ఉంటే బావుండేది" అన్నారు.

ఐఐఎం ప్రతిపాదన లేదని చెప్పేసిన కేంద్రం

బడ్జెట్ ప్రవేశపెట్టడానికి కొన్ని రోజుల ముందు.. అంటే జులై 15న కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ వచ్చింది. తెలంగాణలో ఐఐఎం ఏర్పాటు చేసే ప్రతిపాదన కేంద్రం వద్ద లేదని ఆ లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. సమ్మక్క-సారక్క గిరిజన విశ్వవిద్యాలయాన్ని రూ. 890 కోట్లతో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అయితే, గిరిజన యూనివర్సిటీకి ప్రత్యేకంగా నిధులు కేటాయింపు జరగలేదు. ఈ నిధులను సెంట్రల్ యూనివర్సిటీల గ్రాంట్లలో కలిపేశారు. నిధులు ఎంతన్న విషయంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఏముంది?

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం తరఫున కొన్ని ప్రాజెక్టులు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈమేరకు అప్పట్లో కేంద్రం కొన్నిహామీలు ఇచ్చింది. బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలన. తెలంగాణలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు (యూనివర్సిటీ ఏర్పాటు చేసింది గానీ అవసరమైన రూ. 890 కోట్ల నిధుల కేటాయించలేదు) తెలంగాణలో ఏదైనా సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా వెనుకబడిన జిల్లాలకు అభివృద్ధి నిధుల కేటాయింపు తెలంగాణలో ఏర్పాటు చేసే పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు తెలంగాణలో ఉద్యాన విశ్వవిద్యాలయం ఏర్పాటు 4,000 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం స్థాపన జిల్లాకు ఒకటి చొప్పున నవోదయ పాఠశాలల ఏర్పాటు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) స్థాపన ఐటీఐఆర్‌కు సాయం "ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్‌కు నిధులు ఇస్తున్నట్లు చెప్పారు. పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు నిధులు ఇస్తున్నప్పుడు తెలంగాణకు కూడా నిధులు ఇవ్వాలన్న బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి లేదా? చట్టంలో బయ్యారం ఉక్కు కర్మాగారం ఉంది. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఉంది. సాగునీటి ప్రాజెక్టుల్లో పోలవరానికి ఏ విధంగా నిధులు ఇచ్చి నిర్మిస్తున్నారో.. అదే విధంగా పాలమూరు-రంగారెడ్డికి నిధులు ఇవ్వాలన్న ఆలోచన కేంద్రానికి రాలేదు. గిరిజన యూనివర్సిటీకి నిధులు ఇవ్వలేదు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ విషయంపై మంత్రి కేటీఆర్ స్పందించారు. "ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో దాదాపు 35 హామీల పైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ములుగు యూనివర్సిటీకి అదనపు నిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేదు. ఐఐఎం సహా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలను ఇవ్వమని మేం కోరినప్పటికీ ఒక్కటి కూడా కేంద్రం ఇవ్వలేదు. మెగా పవర్ లూమ్ క్లస్టర్‌తో పాటు నూతన హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని అడిగినా కేంద్రం స్పందించలేదు" అని అన్నారు కేటీఆర్.

# మహిళల ఖాతాల్లో రూ 2,500 జమ ఎప్పుడంటే..!!

తెలంగాణ ప్రభుత్వం ఈ రోజు బడ్జెట్ ప్రవేశ పెట్టింది. ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టే వేళ అసెంబ్లీకి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. బడ్జెట్ ప్రతిపాదనలను ఆయన విమర్శించారు. కొత్తదనం లేదన్నారు. అదే తరహాలో మాజీ మంత్రి హరీష్ స్పందించారు. భట్టి ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు ప్రస్తావన లేదన్నారు. బడ్జెట్ ఆసాంతం ఆత్మస్తుతి, పరనింద తప్ప మరేమీ లేదని ఆయన విమర్శించారు.

### బడ్జెట్ లో ఏమైంది

తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్ పైన హరీష్ కీలక వ్యాఖ్యలు చేసారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని, కానీ బడ్జెట్‌లో మాత్రం ఆ ఊసే ఎత్తలేదని మండిపడ్డారు. ఆసరా పెన్షన్‌ల ప్రస్తావన తేకుండా వితంతువులు, వృద్ధులు, వికలాంగులను ప్రభుత్వం నిరాశపర్చిందని విమర్శించారు. కాంగ్రెస్ సర్కారుకు పేదల ప్రభుత్వం అని చెప్పుకునే అర్హత లేదని అన్నారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల సందర్భంగా హామీలు ఇచ్చారని, బడ్జెట్‌లో ఆ విషయాన్ని కూడా ఎక్కడా ప్రస్తావించలేదని హరీష్‌రావు ఆరోపించారు.



### గొప్పలకు పోయారు

ఆర్భాటంగా అభయ హస్తం దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం.. ఇప్పుడు ఆరు గ్యారెంటీ ఊసెత్తలేదని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని గొప్పలకు పోయిన కాంగ్రెస్ సర్కారు.. బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే తేకపోవడం దారుణమని అన్నారు. బడ్జెట్ పూర్తిగా అంకెల గారడీలా ఉన్నదని, ఇది రాష్ట్రాన్ని తిరోగమనం వైపు నడిపే బడ్జెట్ అని హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసరా పింఛన్‌లు పెంచుతామని ఎన్నికల్లో హామీలు ఇచ్చారని, వృద్ధుల పెన్షన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు, వికలాంగుల పెన్షన్‌ను రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచుతామని చెప్పి.. బడ్జెట్‌లో ఆ ప్రస్తావన ఎందుకు చేయలేదని హరీష్‌రావు ప్రశ్నించారు. ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఓట్లు దండుకున్న సర్కారు.. ఇప్పుడు రెండు లక్షల ఉద్యోగాల గురించి మాట్లాడలేదని, మాయమాటలతో విద్యార్థులను మోసం చేసిందని హరీష్‌రావు మండిపడ్డారు. ఆటో కార్మికులకు రూ.12 వేలు ఇస్తామని ఎన్నికల సందర్భంగా చెప్పారని, ఇప్పుడు ఆ విషయం ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం వైఖరి కారణంగా ఇప్పటికే 50 మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. ఇచ్చిన మాట తప్పడం ద్వారా ప్రభుత్వం పేదలను మోసం చేసిందని విమర్శించారు.

# ఉచిత పథకాల పేరిట భావితరాలపై భారం మోపొద్దు..



రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉచిత పథకాలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వివిధ వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న ఉచిత పథకాల్లో స్థిరత్వం తేవాల్సిన అవసరం ఉందని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఉచిత పథకాల అమలుతో భవిష్యత్ తరాలపై భారం మోపవద్దని తెలిపారు. 'మీరు (రాజకీయ పార్టీలు) ప్రకటించే ఉచిత పథకాలను ఈనాడు సమర్థించుకోవచ్చు. కానీ ప్రజాభిప్రాయం ప్రకారం పన్నుచెల్లింపుదారులకు జవాబుదారీగా ఉండాలి. మీరు కొందరు వ్యక్తుల నుంచి పన్ను వసూలు చేసి మరికొందరికి ఇస్తున్నారు. ఉచిత పథకాలకు అర్హులై ఉండాలి' అని పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ సమర్పించిన మరుసటి రోజు టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ఏది ఏమైనా, ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం నుంచి తాగునీరు, విద్యుత్, ప్రాథమిక ఆరోగ్యం, విద్యారంగాలకు సరిపడా నిధులు కేటాయించాలని నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ఉచిత పథకాల నుంచి ఎవరైనా లబ్ధి పొందొచ్చు, కానీ ఇతర పన్ను చెల్లింపు దారులపై ప్రతికూల ప్రభావం ఏర్పడకుండా ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. నగదు బదిలీ పథకం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర ఐదు హామీలతో గతేడాది కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్న సంగతిని ఆమె గుర్తుచేశారు. 'కర్ణాటకలో ఏం జరుగుతుందో చూడండి. అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధుల్లేవని చెప్పకుండా ఎన్నికల హామీలను తప్పనిసరిగా గౌరవించాలి' అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి, పురుషులపై బస్సు ప్రయాణ చార్జీలు రెట్టింపు చేయడం వల్ల కుటుంబాలపైనే భారం పడుతుందని నిర్మలా సీతారామన్ గుర్తు చేశారు. ఉచిత పథకాలపై నిజాయితీతో కూడిన చర్చ జరుగాలన్నారు. 'ఉచితాలపై మీరు నిజాయితీగా చర్చ పెట్టండి. మీరు ఇచ్చే ఉచిత పథకం ఆమోద యోగ్యం కాదని అంత తేలిక్కాదు. నేను అమలు చేసే సంక్షేమ పథకాన్ని సమర్థించుకోవాలి' అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టుతోపాటు వివిధ విధాన నిర్ణేతలు తరుచుగా ఉచిత పథకాలు, సంక్షేమ పథకాల మధ్య తేడాలు చెప్పడం చాలా కష్టం అని చెబుతున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో జోరు వానలు



గత నాలుగైదు రోజుల నుంచి రెండు కురుస్తున్నాయి. బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. అంతేకాక రానున్న మూడు రోజులు ఏపీ, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో కుండపోత వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నైరుతి రుతుపవనాలు వల్ల ఏపీ, తెలంగాణలో జూన్ నెల ప్రారంభం నుంచే వర్షాలు మొదలయ్యాయి. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఈ క్రమంలో మరో మూఢ్రోజుల పాటు అటు తెలంగాణ, ఇటు ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. అధికారులు, జనాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణలో మరో మూడు రోజులు పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉత్తర ఛత్తీస్‌గఢ్ వద్ద అల్పపీడనం కేంద్రీకృతమైందని.. ప్రస్తుతం తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా కొనసాగుతుందని తెలిపింది. అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో గత నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు.. మరికొన్ని జిల్లాల్లో ముసురు కొనసాగుతుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే వర్షాలు ఇప్పట్లో తగ్గేలా కనిపించడం లేదు. నేడు తెలంగాణలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హన్మకొండ, ములుగు, కామారెడ్డి, సంగారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలపడమే కాక ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు వాతావరణ శాఖ అధికారులు.

ఏపీలో 3 రోజులు కుండపోత..

రానున్న మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో అల్పపీడనం బలహీనపడిందని.. ఈ కారణంగా రానున్న 24 గంటల్లో కోస్తాంధ్రాలో పలుచోట్ల, అలానే రాయలసీమలో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అలానే ఉత్తర కోస్తా తీరం వెంబడి బలమైన గాలులు వీస్తున్నాయని.. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని హెచ్చరికలు జారీ చేసింది. రానున్న మూడు రోజుల పాటు ఈదురు గాలులు, ఉరములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని.. జనాలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలకు అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరం అయితేనే బయటకు వెళ్లాలని.. చెట్ల కిందకు అసలు వెళ్లరాదని సూచించారు.

# సముద్రం కింద ఉన్న శివాలయం అందరినీ ఆశ్చర్యపరిచింది:



ఈ ఆలయం లో కత్ లోనే ఒక మహా అద్భుతం .. సముద్రం కింద శివాలయం. భక్తులు సముద్ర తీరం వెంబడి రెండు కిలోమీటర్లు నడిచి తమ ఇష్ట దైవాన్ని ప్రార్థించటానికి వస్తారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 1 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మారుతున్న సముద్రం ఒక అద్భుతమైన దృశ్యం ఒంటిగంట తర్వాత ఆలయానికి ఇరువైపులా నీటిమట్టం తగ్గుముఖం పట్టి, శివుడిని ఆరాధించేందుకు భక్తులకు మార్గం కల్పిస్తారు. ఆలయ ప్రాంగణంలోని పాండవుల కొలనులో భక్తులు కాళ్లు, చేతులు శుభ్రం చేసుకున్న అనంతరం పూజలు నిర్వహించారు.

రాత్రికి ఆలయం మళ్లీ సముద్రగర్భంలో ఉంటుంది.

ఈ ఆలయం గుజరాత్‌లోని భావ్‌నగర్‌లోని కొలియాక్‌లో ఉంది. ఇక్కడ ప్రార్థనా మూర్తులు పంచపాండవులచే పూజించబడిన ఐదు స్వయంభూ శివలింగాలు. దానితో పాటు, ప్రతి లింగానికి ముందు ధన్యవాదాలు. ఈ ఆలయ పురాణం ఇలా ఉంటుంది. మహాభారత యుద్ధంలో గెలిచిన పాండవులు ఎంతగానో బాధపడి, తమ తప్పిదమే అయినా తమ బంధు మిత్రులను చంపవలసి వచ్చిందంటే, ఈ పాపానికి పరిహారం ఏమిటి. అన్ని దుఃఖాలకు పరిష్కారం అయిన కృష్ణుడినే వారు భయపడ్డారు. శ్రీ కృష్ణుడు వారికి నల్ల జెండా మరియు నల్ల ఆవును ఇచ్చాడు. ఈ జెండా మోసేవాడు నల్ల ఆవును అనుసరించమని సూచించాడు. ఎప్పుడైతే ఈ ఇద్దరూ తెల్లవారుతుందో అప్పుడే వారి దోషాలు పోతాయని, అక్కడ శివుని సన్నిధి ఉందని, అక్కడ శివుని గురించి తపస్సు చేయడం మంచిదని సలహా ఇచ్చాడు. పంచపాండవులు ఈ సూచనను పాటించి పగలు రాత్రి సంచరించారు. అనేక పవిత్ర స్థలాలను సందర్శించారు. కానీ ఆవు మరియు జెండా నలుపు. దారిలో కొల్యాక్ సముద్రతీరానికి చేరుకున్నారు. ఆ సమయంలో తెల్లటి ఆవు ఉండేది, చేతిలో జెండా తెల్లగా ఉంది. ఇది శ్రావణ మాసంలోని అమావాస్య అని నమ్ముతారు. అక్కడ పాండవులు తపస్సు ప్రారంభించారు. ఒక్కొక్కరి ముందు ఒక్కో శివలింగంగా శివుడు ప్రత్యక్షమయ్యాడు. శివుని ప్రేమకు ముగ్ధులై ఎంతో భక్తిశ్రద్ధలతో శివలింగాలను పూజించి వెనుదిరిగారు. పంచపాండవులు మహాదేవుడిని కల్మషం లేని మహాదేవుడిగా పూజించడం ప్రారంభించారు. అమావాసి రోజుల్లో ఇక్కడ ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఇక్కడ చితాభస్మాన్ని నిమజ్జనం చేయడం వల్ల చనిపోయిన వారి ఆత్మలకు మోక్షం లభిస్తుందని నమ్మకం. ఆలయంలో ధ్వజాన్ని మార్చడం సంవత్సరానికి ఒకసారి జరుగుతుంది. ఇది భావంగార్ రాజవంశం హక్కు. ఈ మారుతున్న జెండా తరువాతి 364 రోజుల పాటు అలాగే ఉండిపోయింది మరియు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న అలలు లేదా వేలాది మందిని చంపిన సునామీ వల్ల నేలకూలలేదు. వరదలు, తుఫానులు మరియు సముద్రాలు అల్లకల్లోలంగా ఉన్నప్పటికీ, రాతి ఆలయం యొక్క 20 అడుగుల ఎత్తైన స్తంభానికి సంవత్సరాలుగా ఎటువంటి నష్టం జరగకపోవడం కూడా ఆశ్చర్యం.

# జియో, ఎయిర్ టెల్ కు షాకిస్తూ బీఎస్ఎన్ఎల్ సంచలనం..

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) సంతృప్త ప్రాజెక్ట్ కింద 1000 4%+% టవర్లను ఇన్‌స్టాల్ చేసినట్లు ప్రకటించింది. ఈ సంతృప్త ప్రాజెక్ట్‌తో సంస్థ గ్రామీణ లేదా అన్‌కవర్డ్ గ్రామాలను హై-స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ ఇవ్వాలని అనుకుంటుంది. ప్రభుత్వ రంగ టెలికాం కంపెనీ స్వదేశీ 4 టెక్నాలజీ స్టాక్‌ను అమలు చేస్తోంది. నెట్‌వర్క్ కోర్‌ను సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ అందిస్తోంది. రేడియో గేర్‌ను తేజస్ నెట్‌వర్క్స్ అందిస్తోంది. (టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్) సిస్టమ్స్ ఇంటిగ్రేటర్‌గా వ్యవహరిస్తోంది. బీఎస్ఎన్ఎల్ కోసం (గ్రామాలు) కవర్ చేసేందుకు 4సంతృప్త ప్రాజెక్టును కేంద్రం ప్రకటించింది. వెనుకబడిన ప్రాంతాలకు చెందిన వినియోగదారులకు హై-స్పీడ్ కనెక్టివిటీని అందించడం దీని లక్ష్యం. ప్రభుత్వం యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్ ద్వారా ఈ ప్రాజెక్టుకు నిధులు సమకూరుస్తోంది. ఇదే కాకుండా, భారతదేశం అంతటా దాదాపు లక్ష టవర్లను 4కి అప్‌గ్రేడ్ చేస్తోంది. బీఎస్ఎన్ఎల్ స్వదేశీ ని ప్రారంభించాలని ప్రభుత్వం కోరుతోంది. ఐదేళ్లలో ప్రకటించిన బహుళ ఉపశమన ప్యాకేజీల ద్వారా స్పెక్ట్రమ్ ఇప్పటికే బీఎస్ఎన్ఎల్ కోసం రిజర్వ్ చేయబడింది. 4 రోల్‌అవుట్‌ను వేగంగా ట్రాక్ చేసేందుకు, జవాబుదారీతనాన్ని నిర్ధరించేందుకు దేశం కొత్త టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, బీఎస్ఎన్ఎల్ రోజువారీ 4%+% రోల్‌అవుట్ లక్ష్యాలను కలిగి ఉంటుందని ప్రకటించారు. పురోగతిని మంత్రి, టెలికాం సెక్రటరీ ట్రాక్ చేస్తారు. ప్రభుత్వ ఆధీనంలో నడిచే ఈ సంస్థ కస్టమర్లను వేగంగా కోల్పోతోంది. కస్టమర్లను పెంచుకునేందుకు ప్రమోషనల్ స్కీమ్‌లను అమలు చేస్తోంది, అయితే, అది కంపెనీ కోసం విజయవంతంగా పాన్ చేయబడిందా? లేదా? అనేది కాలక్రమేణా తెలుస్తుంది. ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ రూ. 107 నుంచి రూ. 1499 వరకు కొత్త ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. ఈ సంస్థలో తక్కువ డబ్బుతో ఎక్కువ ప్రయోజనాలను పొందుతారు. కొత్త ప్లాన్ కోసం చూస్తున్నవారైతే. బీఎస్ఎన్ఎల్ రూ. 229 ప్రీపెయిడ్ ప్లాన్ మంచి ఎంపిక. రోజంతా ఫోన్‌లో మాట్లాడినప్పటికీ, ఈ ప్లాన్ సరిపోతుంది.

### ఎయిర్‌టెల్, జియో కంటే కూడా..

బీఎస్ఎన్ఎల్ రూ. 229 ప్లాన్‌ను జియో, ఎయిర్ టెల్ వంటి ప్రైవేట్ టెలికాం కంపెనీల ప్లాన్లతో పోలిస్తే చాలా చవక. ఇందులో అనేక ప్రయోజనాలున్నాయి. ఈ ప్లాన్ గురించి తెలుసుకుందాం.

### రూ. 229 ప్లాన్ వివరాలు

బీఎస్ఎన్ఎల్ ప్రీపెయిడ్ ప్లాన్ రూ. 229తో అపరిమిత కాలింగ్ వస్తుంది. ఇందులో 2 లభిస్తుంది. ఇంటర్నెట్‌ని ఉపయోగిస్తున్నా.. ఆన్‌లైన్ వీడియోలను చూసినా.. సోషల్ మీడియాలో సమయాన్ని వెచ్చించినా, ఈ డేటా కవర్ చేస్తుంది. ఇది కాకుండా ప్రతి రోజూ 100 లు, ఆన్ మొబైల్ గ్లోబల్ లిమిటెడ్ ద్వారా ఎరీనా మొబైల్ గేమింగ్ నుంచి గేమింగ్ ప్రయోజనాలు ఉన్నాయి.

### రూ. 229 నెల వాలిడిటీ

ఈ రూ.229 ప్లాన్ ప్లాన్‌ల భిన్నంగా ఉంటుంది. ఇతర ప్లాన్‌ల చెల్లుబాటు నెల కంటే తక్కువ లేదంటే ఎక్కువ. అయితే, ఇది నెల పూర్తికాల వ్యవధితో అందించిన ప్లాన్. ఈ ప్లాన్ ప్రత్యేకత ఏంటంటే దీని వాలిడిటీ పూర్తి నెల ఉంటుంది. మీరు జూలై 1న రీఛార్జి చేసుకుంటే.. ఆగస్టు 1 వరకు ఉంటుంది. అంటే ప్రతినెలా అదే తేదీలో మొబైల్‌కి రీఛార్జ్ చేసుకోవచ్చు, మళ్లీ మళ్లీ రీఛార్జి చేసుకునే అవసరం లేదు.

# ఐఐటీ సీటు వచ్చినా.. గొర్రెలు కాసిన విద్యార్థిని..



తెలుగు రాష్ట్రాల విద్యార్థులు పరీక్షలు ఏదైనా.. ర్యాంకుల్లో ముందు వరుసలో ఉంటున్నారు. నీట్, ఐఐటీ, జేఈఈతోపాటు జాతీయస్థాయి పోటీ పరీక్షల్లోనూ సత్తా చాటుతున్నారు. జాతీయస్థాయిలో ప్రముఖ విద్యా సంస్థల్లో సీట్లు సాధిస్తున్నారు. చదువులను సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసుకుని ఉన్నత ఉద్యోగాలు సాధిస్తున్నారు. ఇందుకు గూగుల్, విప్రో లాంటి మల్టీనేషనల్ కంపెనీల సీఈవోలే ఉదాహరణ. అయితే కొంతమంది చదువుల తల్లి కటాక్షం ఉన్నా.. లక్ష్మీ కటాక్షం లేకుండా ఉన్నత చదువులకు దూరమవుతున్నారు. ఎలాంటి కోచింగ్, ఆర్థిక సపోర్టు లేకుండా వాటిని అధిగమించి ఉత్తమ ర్యాకుంగు సాధించడంతోపాటు ఉన్నత విద్యాసంస్థల్లో సీటు సాధిస్తున్నారు. అయితే ఆ కోర్సులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పరిధిలోకి రాకపోవడం, ఇతర రాష్ట్రాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో లేకపోవడం వంటి కారణాలతో ఉన్నత విద్యకు అవసరమయ్యే ఫీజులు కట్టలేకపోతున్నారు. దీంతో చదువులకు దూరమవుతున్నారు. బాగా చదువకోవాలని ఆశపడుతున్నా పరిస్థితులు మాత్రం అనుకూలించక వారి ప్రతిభ అడవి కాచిన వెన్నెలలాగే మారుతోంది. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఓ యువతి ఐఐటీలో సీటు వచ్చినా చదువుకోలేని పరిస్థితి ఉంది. పైచదువులు చదువుకోవాలని ఆసక్తి ఉన్నా, ప్రతిభ ఉన్నా చదువుకోలేని పరిస్థితి వచ్చింది. వీర్నపల్లి మండలం గోనే నాయక్ తండాకు విద్యార్థిని కూడా ఇదే పరిస్థితి నెలకొంది. తండాకు చెందిన బదావత్ రాములు-సరోజ దంపతులకు ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ఇద్దరు అమ్మాయిలు డిగ్రీ వరకు చదువుకుని తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో సాయపడుతున్నారు. మూడో కూతురు మధులత జేఈఈ మెయిన్‌లో ప్రతిభ కనబర్చింది. ఎస్టీ కేటగిరీలో 824వ ర్యాంక్ సాధించింది. ఆమెకు పాట్నా ఐఐటీలో సీటు లభించింది. అయితే రూ.3 లక్షల ఫీజు చెల్లించలేని స్థితిలో ఇంట్లో పెంచుతున్న మేకలను కాస్తోంది.

సమీపిస్తున్న గడువు..

మధులత పాట్నా ఐఐటీలో సీటు పొందాలంటే జూలై 27వ తేదీలోగా ఫీజు చెల్లించాలి. లేదంటే సీటు రద్దవుతుంది. వ్యవసాయం చేసుకుంటూ ముగ్గురు బిడ్డలను చదివించాడు మధులత తండ్రి రాములు. మధులతను ఐఐటీ చదివించే ఆర్థిక స్తోమత లేకపోవడంతో దాతలు సాయం చేస్తేనే చదవిస్తానంటున్నాడు. దాతలు సాయం చేస్తే గిరిజనబిడ్డకు ఉన్నత విద్య అభ్యసించే అవకాశం దక్కుతుందని తల్లిదండ్రులు ఆశతో ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. జిల్లా కేంద్రానికి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలోనే రాముల కుటుంబం ఉంటోంది. రెక్కాడితేగానీ డొక్కాడని కుటుంబం. ముగ్గురూ ఆడపిల్లలే అయినా వారిని ఉన్నత చదువులు చదివించారు.

### పేదరికమే ఉన్నత విద్యకు అడ్డు..

రాములు-సరోజ దంపతులు రెక్కలు ముక్కలు చేసుకుంటూ పిల్లలను పెంచి పెద్ద చేశారు. ఇద్దరు కూతుళ్లను డిగ్రీ వరకు చదివించారు. చిన్న కూతురు కూడా బాగా చదవి జేఈఈలో ఉత్తమ ర్యాంకు సాధించింది. పై చదువులు చదవాలన్న ఆశతో జేఈఈ ఎంట్రన్స్ ఎగ్జామ్ రాసి మంచి ర్యాంకు సాధించింది. అయితే కటిక పేదరికంతో తండ్రి ఫీజు కట్టలేడని తెలిసి మేకల కాపరిగా మారింది. ఎవరన్నా దాతల సహకారంతో పై చదువులు చదవాలని ఆశతో ఎదురు చూస్తుంది.

### స్పందించిన సీఎంవో..

మధులత పరిస్థితిపై మీడియాలో కథనాలు వచ్చాయి. దీనికి స్పందించిన సీఎంవో వెంటనే విద్యార్థిని వివరాలు ఆరా తీసింది. తర్వాత ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి మధులతకు తక్షణ సాయంగా రూ.1.50 లక్షలు అందించాలని ఆదేశించారు. పేదరికంతో ఉన్నత చదువులకు దూరమయ్యే విద్యార్థులకు ఈ సాయం కొనసాగించాలని స్పష్టం చేశారు. సీఎం సహాయంతో మధులత ఐఐటీ చదివే అవేందుకు మార్గం సుగమమైంది. పలువురు దాతలు కూడా విద్యార్థిని చదువుకు ఆర్థికసాయం అందించేందుకు ముందుకు వస్తున్నారు.

# బాలకృష్ణ సినిమాను బ్యాన్ చేసిన కేంద్ర ప్రభుత్వం?



బాబీ దర్శకుడు. ఈ ఏడాది విజయ దశమికి విడుదల కాబోతోంది. 50 ఏళ్లు పూర్తిచేసుకోబోతున్న బాలయ్య వచ్చేనెల 29వ తేదీతో సినీ పరిశ్రమలోకి అడుగు పెట్టి 50 సంవత్సరాలు పూర్తిచేసుకోబోతున్న అరుదైన వ్యక్తిగా నిలవబోతున్నారు. ఈ సందర్భంగా తెలుగు చిత్ర పరిశ్రమ బాలకృష్ణను ఘనంగా

నందమూరి బాలకృష్ణ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరంలేదు. తన తండ్రి, దివంగత నందమూరి తారకరామారావు వారసుడిగా సినీ పరిశ్రమలోకి ప్రవేశించి 50 సంవత్సరాలుగా పరిశ్రమలో కొనసాగుతున్నారు. అగ్ర కథానాయకుల్లో ఒకరిగా ఉండి అభిమానులను అలరిస్తున్నారు. తన కెరీర్ లో ఎప్పుడూ లేనివిధంగా అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి చిత్రాలతో హ్యాట్రిక్ కొట్టి తన 109వ సినిమాలో కూడా హుషారుగా నటిస్తున్నారు. దీనికి కొల్లి

సత్కరించబోతోంది. బాలయ్య తొలి చిత్రం తాతమ్మ కల అనేక వివాదాలకు నిలయంగా నిలిచింది. దానికి సంబంధించిన విశేషాలను తెలుసుకుందాం. ఏదైనా ఒక వర్గం లేదంటే ఎవరివైనా మనోభావాలు దెబ్బతినేలా సినిమాను తీస్తే కేంద్ర ప్రభుత్వం లేదంటే రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాన్ చేసిన సందర్భాలు మనదేశంలో చాలావున్నాయి.

పోటాపోటీగా నటించిన ఎన్టీఆర్-భానుమతి

సీనియర్ ఎన్టీఆర్ తాతమ్మకలను స్వీయ దర్శకత్వంలో తీయడంతోపాటు ఆయనే హీరోగా, భానుమతి హీరోయిన్ గా నటించింది. ఈ చిత్రం విడుదలై అర్ధ శతదినోత్సవం జరుపుకున్న తర్వాత కేంద్రం బ్యాన్ చేసింది. దీనిపై ఎన్టీఆర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తర్వాత కేంద్రం సూచనలకు అనుగుణంగా కొన్ని మార్పు చేర్పులు చేసి 1975 సంక్రాంతికి మళ్లీ విడుదల చేసి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్నారు. మళ్లీ విడుదలైనప్పుడు అదనంగా కలర్ ఓ పాటను కలపడంతోపాటు సినిమా చివరలో ముసలవ్వ భర్త పాత్రగా ఎన్టీఆర్ వృద్ధుడి పాత్రను అద్భుతంగా పోషించారు.

### భగవంతుడి నిర్ణయానికి వ్యతిరేకంగా ఉండకూడదు

ఈ సినిమా అంత వివాదాలకు కారణమవడానికి కారణం ఏమిటంటే.. భగవంతుడు మనకి సంతానాన్ని ప్రసాదిస్తున్నాడు.. దానికి వ్యతిరేకంగా మనం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకోవడం అనేది విరుద్ధమని చెప్పింది. అంతేకాకుండా భూ గరిష్ట చట్టాన్ని కూడా ఈ సినిమా వ్యతిరేకించింది. ఈ రెండు అంశాల్లో ప్రధానంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల అంశాంపైనే కేంద్ర ప్రభుత్వం బ్యాన్ విధించింది. ఈ సినిమాలో ఎన్టీఆర్-భానుమతి పోటీపడి నటించారు. తర్వాత ఎన్టీఆర్-బాలయ్య నటించి శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర సినిమా కూడా నిషేధానికి గురవగా అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ దీన్ని విడుదల చేయగా సంచలన విజయాన్ని అందుకుంది.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనేది భయంకరమైన చట్టం



భూ పట్టాదారు (ల్యాండ్ టైటిలింగ్ ) చట్టం అమల్లోకి వచ్చి ఉంటే ప్రజల ఆస్తులు దోచుకునే అవకాశం ఉండేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు చట్టాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. భూ పట్టాదారు చట్టం రద్దు బిల్లుపై బుధవారం శాసనసభలో చర్చ జరిగింది. ఈ చర్చను మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. ప్రజల హక్కులను హరించేలా బిల్లు కనిపిస్తోందని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. ఈ చట్టం మరిన్ని భూ వివాదాలకు దారి తీయవచ్చని ఆయన పేర్కొన్నారు. పేద రైతులు సమస్యలు ఎదుర్కొంటే నేరుగా హైకోర్టును ఎలా ఆశ్రయిస్తారని ప్రశ్నించారు. చిన్న చిన్న వివాదాలకు ప్రజలు ఖరీదైన లాయర్లను ఎలా నియమించుకోగలరని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని అనుసరించి చంద్రబాబు నాయుడు భూ పట్టాల చట్టాన్ని ప్రమాదకరమైన చట్టంగా అభివర్ణించారు. గత ప్రభుత్వం సరైన పరిశీలన లేకుండా ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని, ఫలితంగా అనేక సమస్యలు ఎదురవుతున్నాయని ఆరోపించారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా న్యాయవాదులు ఎలా నిరసనలు తెలిపారని, ప్రజలకు అవగాహన కల్పించారని ఆయన గుర్తు చేశారు. భూమి తరతరాలుగా వస్తున్న వారసత్వ సంపద అని ఉద్ఘాటించారు. పట్టాదార్ పాస్‌బుక్‌ను ప్రభుత్వ ముద్రతో అందించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ముఖ్యమంత్రి ఫొటోతో పట్టాదార్ పాసుపుస్తకాలు జారీ చేయడం తగదని ప్రశ్నించారు. భూ వివాదాలు పెరిగిపోయాయని ఇటీవల జరిగిన భూ సర్వేను కూడా ఆయన ప్రస్తావించారు. భూ పట్టాల చట్టం లోపభూయిష్టంగా ఉందని తేల్చారు. ఈ చట్టానికి సంబందించి తెచ్చిన 512 జీవోను రహస్యంగా ఉంచారని చంద్రబాబు వెల్లడించారు. తాము వచ్చాక చట్టాన్ని రద్దు చేస్తామన్నామని ఇచ్చిన మాట ప్రకారం రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇతర దేశాల్లో ఉన్నవారి భూములు రికార్డులు మార్చితే రెండేళ్ల గుర్తించకపోతే డీమ్డ్ టూ బి అని పెట్టేశారని చంద్రబాబు మండిపడ్డారు.

# వాహనదారులు ఈ కొత్త రూల్



దేశంలో ఎక్కడో అక్కడ రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వార్తలు చదువుతూనే ఉన్నాం. డ్రైవర్లు చేస్తున్న నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ఉదయం ఇంటి నుంచి బయటికి వచ్చిన వాళ్లు తిరిగి ఇంటికి వెళ్తారా? లేదా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అవగాహన లేకుండా మైనర్లు వాహనాలు నడపడం ఇలా ఎన్నో కారణాల వల్ల నిత్యం ఎక్కడో అక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. డ్రైవింగ్ చేసే సమయంలో సెఫ్టీ నియమాలు పాటించకపోవడం వల్ల కూడా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా వాహనదారులు రూల్స్ పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. ద్విచక్ర వాహనాలు నడిపేవారికి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు విశాఖ పోలీసులు. ఇటీవల సిటీలో ఒకరు మరణిస్తే.. మరో నలుగురు తీవ్రంగా గాయపడుతున్నారు. కొన్నిసార్లు యాక్సిడెంట్ జరిగిన సమయంలో ఇతర వాహనదారులు, పాదాచారులు కూడా ప్రమాదానికి గురవుతున్నారు. వీటన్నింటిని అరికట్టేందుకు కఠిన నియమాలు అమల్లోకి తీసుకువస్తున్నామని తెలిపారు. రహదారుల్లో ప్రమాదాలను అరికట్టేందుకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ దరించి వాహనాలు నడపాలని రూల్ తీసుకువచ్చినట్లు తెలిపారు. అంతేకాదు ఇకపై వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని విశాఖ నగర (ట్రాఫిక్) ఏడీసీపీ శ్రీనివాస రావు అన్నారు. విశాఖ పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు నగరంలో పలు చోట్ల తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఒకప్పుడు విశాఖ నగర పరిధిలో హెల్మెట్ ధరించడం అవసరం లేదని.. కానీ ఇప్పుడు వరుస ప్రమాదాల దృష్ట్యా సిటీలో హెల్మెట్ ధరించాలని కొత్త రూల్ తెచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు. ఇందుకోసం విశాఖ నగరంలో ప్రధాన కూడలి అన్ని ప్రాంతాల్లో ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. పోస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. హెల్మెట్ ధరించడం ప్రమాదాలను నియంత్రణకు హై కోర్టు మార్గదర్శకాలు జారీ చేసింది. ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనం నడిపితే పాణాంతకం ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలి సర్టిఫికేషన్ హెల్మెట్లనే వాడాలి బైక్ నడిపే వ్యక్తి గానీ, వెనుక కూర్చున్న వ్యక్తిగాని ఇద్దరిలో ఎవరు హెల్మెట్ పెట్టుకోకున్నా రూ.1035 చలానా విధించబడుతుంది హెల్మెట్ ధరించకుండా బైక్ నడిపి ప్రమాదానికి కారణం అయితే డ్రైవింగ్ లైసెన్స్ మూడు నెలలె సస్పెండ్ అవుతుంది

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com